జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
NEWS IS RIGHT
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 72 | హైదరాబాద్, జనవరి 02 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# టార్గెట్ బీజేపీ..!

## జాతీయ రాజకీయాల్లో కీలక పాత్రకు కేసీఆర్ వ్యూహాత్మక అడుగులు..

హైదరాబాద్ జనవరి 01: దేశంలో మళ్లీ థర్డ్ ఫ్రంట్‌కు టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారా? ఇప్పటికే తమిళనాడు వెళ్లి వచ్చిన కేసీఆర్.. ముందుముందు పలువురు బీజేపీ, కాంగ్రెసేతర సీఎంలను, రీజనల్ పార్టీల అధినేతల కలువనున్నారా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడుతున్న టీఆర్ఎస్.. జాతీయస్థాయిలో బీజేపీ పట్ల పెరుగుతున్న వ్యతిరేకతను అనుకూలంగా మాలుచుకోవాలను కుంటోంది. త్వరలోనే ప్రాంతీయ పార్టీల అధినేతలతో జట్టుకట్టేందుకు గులాబి దళపతి సిద్ధమవుతున్నారు. పదేపదే అవమానాల పాలు చేస్తున్న ఢిల్లీపై పగబట్టిన కేసీఆర్.. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఏదో ఆషామాషీగా వ్యవహారంగా కాకుండా..పక్కా వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు.సీఎం కేసీఆర్ ఢిల్లీ వైపుగా అడుగులు వేస్తూ ఇతర రాష్ట్రాల బాట పడుతున్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్రం అవలంభిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ప్రాంతీయ శక్తులను ఏకం చేయాలని కంకణం కట్టుకున్నారు. రెండున్నరేళ్లలో ఒక్కో అడుగు వేసుకుంటూ ఢిల్లీ పీఠం నుంచి బీజేపీకి దింపేయడమే లక్ష్యంగా టీఆర్ఎస్ పావులు కదుపుతోంది. బీజేపీయేతర పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని టీఆర్ఎస్ అగ్ర నాయకుల నుంచి చోటా లీడర్స్ వరకు తరచుగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే విషయాన్ని ఢిల్లీలోనూ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు బలంగా వినిపించారు. రాజ్యాంగబద్ధంగా ఉండే రాష్ట్రాల హక్కులను కూడా కేంద్రం గౌరవించకపోగా.. కనీస భాధ్యతలను కూడా విస్మరిస్తుందని టీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రాల మంత్రులు వస్తే కనీసం కలవడానికి కూడా సమయం ఇవ్వకపోగా.. పనిలేక వచ్చారా అంటూ కేంద్ర మంత్రి పియూష్ గోయల్ చేసిన వ్యాఖ్యలు.. తమను అవమానపరచడమేనని టీఆర్ఎస్ ఆరోపించింది. రెండు సార్లు ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ వెళ్లి ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిశారు. నలుగురు మంత్రుల బృందం ఢిల్లీలో వారం రోజులు ఉన్నా ఎలాంటి సమాధానం రాకపోవడంపై ఆగ్రహంతో ఉన్నారు కెసిఆర్. బీజేపీయేతర, తటస్థ రాష్ట్రాల పట్ల కూడా కేంద్రం తీరుపై దేశవ్యాప్తంగా చర్చ పెట్టాలని భావిస్తున్నారు.

(మిగతా 2లో..)



# అణు వివరాలను ఇచ్చిపుచ్చుకున్న భారత్, పాక్

న్యూఢిల్లీ:భారత్, పాకిస్తాన్‌లు శనివారంనాడు తమ అణు వ్యవస్థాపనలు, సదుపాయాల జాబితాను పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నాయి. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లలో దౌత్య మార్గంలో ఏకకాలంలో ఈ జాబితాను ఇచ్చిపుచ్చుకున్నట్టు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. అణు కేంద్రాలపై పరస్పర దాడులను నిషేధించేందుకు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం సమాచార మార్పిడి జరిగినట్టు తెలిపింది.అణు కేంద్రాలపై పరస్పర దాడులను నిషేధించేందుకు చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందంపై 1988 డిసెంబర్ 31న భారత్, పాకిస్తాన్ సంతకం చేశాయి. 1991 జనవరి 27 నుంచి ఇది అమలులోకి వచ్చింది. అప్పట్నించి 31 ఏళ్లుగా ఏటా జనవరి 1న ఇరుదేశాలు ఈ జాబితాను ఇచ్చిపుచ్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నప్పటికీ ఈ ఆనవాయితీని కొనసాగించారు.

# కృష్ణం వందే జగద్గురుం..

## ఇదే యూపీ ఎన్నికల్లో బీజేపీ కొత్త మంత్రం



ఉత్తరప్రదేశ్ ,జనవరి 01 ప్రజాపాలన ప్రతినిధి: త్వరలో జరగనున్న ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సరికొత్త అస్త్రాలను బయటకు తీస్తోంది. జై శ్రీరామ్ నినాదంతో కొన్ని దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్న ఆ పార్టీ, ఇప్పుడు 'కృష్ణం వందే జగద్గురుం' అంటూ కొత్త మంత్రాన్ని జపిస్తోంది. ఈ రెండు నినాదాల మధ్యలో 'హర హర మహాదేవ' నినాదం మరోవైపు మార్మోగుతోంది. కులానికో పార్టీ ఉన్న ఉత్తరప్రదేశ్ ఓటర్లను కులాలకు అతీతంగా 'మతం' ప్రాతిపదికన ఏకం చేసే ప్రయత్నంలో బీజేపీ నిమగ్నమైంది. 'రామ' జన్మభూమి అయోధ్య రామమందిర నినాదాన్ని నిజం చేస్తున్న తాము శ్రీకృష్ణ జన్మస్థానం మథురను ఎలా విస్మరిస్తామంటూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రెండ్రోజుల క్రితం వ్యాఖ్యానించడమే ఇందుకు నిదర్శనం. రాముడు కృష్ణుడు మధ్య శివుణ్ణి కూడా గుర్తుచేస్తున్నారు. హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా దర్శించాలనుకునే పవిత్ర పుణ్యక్షేత్రం కాశీలో విశ్వనాథుడి ఆలయాభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాలకు ఇటు ప్రధాని మోది అటు ముఖ్యమంత్రి యోగి ద్వయం ఎంతగా ప్రచారం కల్పిస్తున్నారో చూస్తున్నాం. మొత్తంగా యూపీ ఓటర్లను 'కులం' గోడలు దాటి మతం గొడుగు నీడకు తెచ్చేందుకు కమలనాథులు శాయశక్తులా కృషి చేస్తున్నారు.

### కులానికొక పార్టీ..

యూపీలో ప్రధాన రాజకీయ పార్టీల్లో సమాజ్‌వాదీ పార్టీని 'యాదవులు' తమ సొంత పార్టీగా భావిస్తుంటే, మరో ప్రధాన రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీని దళితులు తమ సొంత పార్టీగా భావిస్తుంటారు. దీంతో పాటు జాట్ల కోసం రాష్ట్రీయ లోక్‌దళ్, కుర్మీల కోసం అప్నాదళ్, నిషాద్‌లు, కేవాట్లు, భిండ్, మల్లా, కశ్యప్, మాంఝి, గోండ్ సహా మరికొన్ని సామాజికవర్గాల కోసం సంయక్తంగా ' (మిగతా 2లో..)

# స్నేహా కేంద్ర కార్యాలయంలో..

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :స్నేహా సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు కేక్ కట్ చేసి స్నేహ సిబ్బందికి, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది లోని మంచిని తీసుకుని, నూతన సంవత్సరంలో ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలన్నారు.ప్రతీ ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహా సంస్థల హెచ్ ఆర్ పద్మశర్మ తో పాటు స్నేహా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నగదు జమ..




ఢిల్లీ,జనవరి 01 ప్రజాపాలన ప్రతినిధి: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) 10వ విడతను ప్రధాని నరేంద్రమోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. 10 కోట్లకు పైగా లబ్ధిదారులైన రైతు కుటుంబాలకు 20,000 కోట్లకు పైగా నగదు మొత్తాన్ని బదిలీ చేశారు. దీనితోపాటు, దాదాపు 351 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు 14 కోట్లకు పైగా ఈక్విటీ గ్రాంట్ కూడా విడుదల చేశారు. ఇది 1.24 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మాట్లాడుతూ.. నేడు మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉందన్నారు. భారత్‌కు రికార్డు స్థాయిలో విదేశీ పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. మన విదేశీ మారకద్రవ్య నిల్వలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని, జీఎస్టీ వసూళ్లలో పాత రికార్డులు కూడా తిరగరాసినట్లు ప్రధాని అన్నారు. ఎగుమతులు, ముఖ్యంగా వ్యవసాయంలో కూడా కొత్త రికార్డులను నెలకల్పినట్లు వివరించారు. దేశం కోసం ఎంతోమంది తమ జీవితాన్ని ధారపోసి నవ భారతాన్ని నిర్మిస్తున్నారన్నారు. దేశ అభివృద్ధికి కొత్త శక్తి వస్తున్నట్లు తెలిపారు.ఎగుమతుల విషయంలో కొత్త అంచనాలు చేరుకున్నామన్నారు.

(మిగతా 2లో..)

# టీనేజర్లకు టీకా కోసం రిజిస్ట్రేషన్లు మొదలు



న్యూఢిల్లీ: ఈ నెల మూడో తేదీ నుంచి దేశంలోని 15-18 ఏళ్ల టీనేజర్లకు టీకాలు ఇవ్వనున్నట్టు ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ నేపథ్యంలో నేడు కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని రిజిస్ట్రేషన్లు మొదలైనట్టు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.అర్హులైన తమ పిల్లలకు టీకాలు ఇప్పించేందుకు తల్లిదండ్రులు కొవిన్ యాప్‌లో పిల్లల పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని కోరారు. భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన కొవాగ్జిన్ టీకాను చిన్నారులకు ఇవ్వనున్నారు. 15 ఏళ్లు నిండిన వారు (2007, అంతకంటే ముందు జన్మించినవారు) కొవిన్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఆన్‌సైట్ వద్ద కూడా పిల్లలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. టీకా తొలి డోసు తీసుకున్న 28 రోజులకు రెండో డోసు తీసుకోవాల్సి ఉంటుంది. 15-18 ఏళ్లలోపు టీనేజర్లకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్టు గత నెల 25న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. అలాగే, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు, 60 ఏళ్లు నిండి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారికి బూస్టర్ డోసు ఇవ్వనున్నట్టు తెలిపారు. కరోనా వైరస్‌లోని కొత్త వేరియంట్ ఒమైక్రాన్ కేసులు దేశంలో శరవేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ఈ ప్రకటన చేశారు.



# కృష్ణం వందే జగద్గురుం..

(మొదటి పేజీ తరువాయి)

నిర్బల్ ఇండియన్ శోషిత్ హమారా ఆమ్ దళ్' (సంక్షిప్తంగా నిషాద్) పార్టీ ఉన్నాయి. వీటితో పాటు మరికొన్ని మరికొన్ని చిన్న చిన్న పార్టీలు, వేర్వేరు కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. వీటిలో సమాజ్‌వాదీ పార్టీ యాదవులకు తోడు మైనారిటీలను కలుపుకుని ఇన్నాళ్లూ రాజకీయం చేసి, కొన్నాళ్లు అధికారాన్ని కూడా చలాయించగా, బహుజనులతో పాటు బ్రాహ్మణులను కూడా కలుపుకుని బీఎస్పీ అధికారం సాధించగల్గింది. మిగతా పార్టీలకు అధికారం సాధించే సత్తా లేనప్పటికీ, తమ తమ ఓటుబ్యాంకుతో కొన్ని సీట్లు గెలుచుకోవడం, మిగతా నియోజకవర్గాల్లో ఓట్లు చీల్చడం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గెలుపు అందుకోవాలంటే సామాజిక సమీకరణాల ఎత్తుగడలు ఏ పార్టీకైనా తప్పవు.

మండల్ – కమండల్..

సామాజిక సమీకరణాల్లో భాగంగా బీజేపీ ఓటు బ్యాంకును పరిశీలిస్తే అగ్రవర్ణాలైన బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ (ఠాకూర్లు, రాజ్‌పుత్‌లు) వంటి కులాల్లో అత్యధిక శాతం ఓటర్లున్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే దాదాపు 10% జనాభాతో బ్రాహ్మణులు యూపీలో ఎక్కువ సంఖ్యలోనే ఉన్నప్పటికీ, కేవలం అగ్రవర్ణాల ఓట్లతో పార్టీ గెలుపును సొంతం చేసుకోలేదు. దళితులు బీఎస్పీ వెంట, యాదవులు, మైనారిటీలు ఎస్పీ వెంట నడుస్తున్న క్రమంలో, ఇతర కులాలను తమవైపు తిప్పుకున్నప్పుడే బీజేపీ విజయాలు సాధించగల్గింది. ఎస్పీ, బీఎస్పీ ఓటుబ్యాంకు మినహా మిగిలినవారిలో ఓబీసీ కులాల ఓటర్లే ఎక్కువ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే స్వయంగా ఓబీసీ అన్న విషయాన్ని బీజేపీ వీలుచిక్కినప్పుడల్లా చెబుతూ ఓబీసీలకు దగ్గరవుతూనే ఉంది. దానికి తోడు తాజా జరిగిన కేంద్ర కేబినెట్ విస్తరణలో అత్యధిక సంఖ్యలో ఓబీసీలకు చోటు కల్పించి, ఆ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసింది. ఇంతటితో సరిపెడితే సరిపోదని భావిస్తున్న కమలనాథులు మతం అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు.

పశ్చిమం – కీలకం

ముస్లింలు, జాట్ ఓటర్ల సంఖ్య, ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలో జాట్ల మద్ధతు లేకుండా బీజేపీ ఎక్కువ స్థానాలు గెలిచే పరిస్థితి లేదు. 3 వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ సాగిన రైతు ఉద్యమం, లఖింపురి ఖేరి ఘటన నేపథ్యంలో జాట్ల నుంచి బీజేపీ వ్యతిరేకత ఎదుర్కొంటోంది. దానికి తోడు వారికంటూ ఉన్న సొంత పార్టీ ఆర్‌ఎల్డీ ఇప్పుడు సమాజ్‌వాదీతో జతకలిసింది. దీంతో బీజేపీకి ఇక్కడ ఎదురీత తప్పడం లేదు.

జై శ్రీరామ్ నుంచి హరే కృష్ణ వరకు..

ఎదురీతను కాస్త సులభం చేసే భావోద్వేగం మతం. పశ్చిమ యూపీలో ఈ భావోద్వేగాన్ని పెంచడం కోసం బీజేపీ ఇక్కడున్న శ్రీకృష్ణ జన్మస్థాన్ మథుర క్షేత్రాన్ని తెరపైకి తెస్తోంది. రామజన్మభూమి వివాదం తరహాలోనే ఇక్కడ కృష్ణుడు పుట్టిన చోట ఈద్గా మసీదు ఉంది. రామ జన్మభూమిలో ఆలయాన్ని మొఘల్ పాలకుడు బాబర్ హయాంలో పడగొట్టి మసీదు కట్టగా, శ్రీకృష్ణ జన్మస్థాన్ ఆలయంపై పలుమార్లు దాడులు జరిగాయి. చివరిసారిగా మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ హయాంలో జరిగిన చివరిసారి 1670లో దాడులు జరిగాయి. ఆయన హయంలోనే అక్కడ ఈద్గా మసీదు నిర్మాణం జరిగింది. రామజన్మభూమి వివాదం తరహాలోనే ఇక్కడ కూడా శ్రీకృష్ణ జన్మస్థానం వివాదం కోర్టులో ఉంది. ఇదే ఇప్పుడు బీజేపీకి మరో అంశంగా మారింది. అయోధ్య, కాశీ క్షేత్రాల మాదిరిగానే మథురను కూడా అభివృద్ధి చేస్తామంటూ భావోద్వేగ అస్త్రాన్ని సంధిస్తోంది.

## టార్గెట్ బీజేపీ..!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా జాతీయ స్థాయిలో బీజేపీ యేతర పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా బీజేపీ, కాంగ్రెస్ యేతర పార్టీల అధినేతలతో కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలపై చర్చలు జరిపే అవకాశం ఉంది. 2018లో కేసీఆర్ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీల నేతలను కలిసి ఆనాటి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో కేసీఆర్ ప్రయత్నాలు చేసినా కూడా వర్కువుట్ కాలేదు. ఇటీవల తమిళనాడు వెళ్లిన ముఖ్యమంత్రి కేసీఆర్ స్టాలిన్ తో 45 నిమిషాల పాటు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఇక జనవరి నెలలో మరో ఒకటి, రెండు రాష్ట్రాలకు వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మార్చి లోపు దాదాపు 5 నుండి 8 రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల అధినేతలతో మంతనాలు సాగిస్తారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ థర్డ్ ఫ్రంట్ కు ఆలోచనలు చేస్తున్నారు. శివసేన, ఎన్సీపీ వంటి పార్టీలతో చర్చలు జరుపుతోంది. గోవా, మణిపూర్ వంటి చిన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసి వలసలు ప్రోత్సహిస్తోంది. జాతీయస్థాయిలో టిఎంసిని బలోపేతం చేస్తూ సాధ్యంకాని పెద్ద రాష్ట్రాల్లో స్థానిక ప్రాంతీయపార్టీలతో కూటమి ప్రయత్నాల్లో ఉన్నారు దీదీ. ఈ సమయంలో కేసీఆర్ పర్యటనలు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. గతంలో ఫెడరల్ ఫ్రంట్ కోసం కేసీఆర్ ప్రయత్నాలు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోయారు. లేటెస్టుగా బిజెపికిపై పెరుగుతున్న వ్యతిరేకతను అనుకూలంగా మలుచుకుని కలిసివచ్చే శక్తులతో బీజేపీ విధానాలను ఎండగట్టేందుకు సిద్ధమవుతున్నారు. గత వైఫల్యాల నుంచి పాఠాలతో సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతామని టీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. మరి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల శక్తిగా ఎదగాలన్న టీఆర్ఎస్ ఆకాంక్ష 2022లో నెరవేరుతుందో? లేదో? కాలమే సమాధానం చెప్పాలి..

## అమర యాదగిరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రావులకొల్లు



కావలి జనవరి 1ప్రజాపాలన ప్రతినిధి : ఆర్యవైశ్య ప్రముఖులు అమరా వెంకట సుబ్బారావు, వైకాపా నాయకులు అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తాను మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## ఎంపీపీ భవనం ను కలిసిన ఏపిటిఎఫ్ సభ్యులు




పొన్నూరు (ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్ర ప్రదేశ్ దేశ్ టీచర్స్ ఫెడరేషన్ పొన్నూరు మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఖుద్దుస్ వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ సభ్యులు పొన్నూరు మండల అధ్యక్షురాలు భవనం పద్మలీల ను ఆమె స్వగృహంలో కలసినూతన సంవత్సర శుభాకాంక్షలు చేశారు. అనంతరం 2022 నూతన ఏపీటీఎఫ్ క్యాలెండర్ , డైరీను ఆమెకు అందజేశారు. మండలంలోని పాఠశాలల స్థితి గతులను ఆమెకు వివరించారు. అన్ని విషయాలపై ఎంపీపీ భవనం పద్మ లీల సాను కూలంగా స్పందించారు. కార్యక్రమం లో వెంకటేశ్వరరావు, హబీబ్,వెంకట్రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



పొన్నూరు (ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరుపురపాలక సంఘములో నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని కమిషనర్ డాక్టర్. ఎన్ .రాధ కేకును కట్ చేసి కార్యాలయ సిబ్బందికి పంపిణీ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లకు శానిటైజర్ ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమములో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా పొన్నూరు శాఖ చీఫ్ మేనేజరు మురళీకృష్ణ, డిప్యూటి మేనేజరు లీనా గ్రేస్ , డి ఈ ఆకుల శ్రీనివాసరావు, మేనేజర్ సుబ్బారావు, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు



జగ్గయ్యపేట జనవరి1ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లో, నూతన సంవత్సర వేడుకలోభాగంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజానీకానికి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనస భ్యులు సామినేనిఉదయభాను మరియు వారి సతీ మణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ వైసీపీ యువ నాయకులు వెంకటకృష్ణప్రసాద్ బాబు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

## యుటిఎఫ్ జిల్లా క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరణ: ఎం ఈ ఓ ఎస్ నిరంజన్




బాపట్ల ప్రజాపాలన బ్యూరో :యుటిఎఫ్ జిల్లా క్యాలెండర్లు డైరీలు ఈరోజు బాపట్ల ఎం ఈ ఓ ఎస్ నిరంజన్ చే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నూతలపాటి కోటేశ్వరావు, బాపట్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి మద్దాల సురేష్ అధ్యక్షుడు శేషాద్రి శ్రీనివాస్, బాపట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్ బాపట్ల పట్టణ అధ్యక్షుడు కోటిలింగ చారి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. వినయ్ కుమార్, శైలజ,సంజోత,నాగ రామారావు,రవిబాబు, నరసింహారావు,రోహిణీ కుమార్, తటవర్తి సుబ్బారావు, మల్లేష్, కళాధర్, నాంచారయ్య, శివరామకృష్ణ, బాలాజీ రావు, పూషడపు శ్రీనివాస్, రవికాంత్ చక్రధర్,పాల్గొన్నారు

## ప్రజల్లో అభద్రతా భావం పెరిగిపోయింది



బాపట్ల ప్రజాపాలన బ్యూరో : ప్రజల్లోఅభద్రతాభావంపెరిగిపోయింది. ప్రభుత్వంలో అవినీతి ఎక్కువైంది. సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందటం లేదు ప్రభుత్వ అధికారులేమీ పై నుంచి ఊడిపడలేదు. ప్రజల సొమ్ముతో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయకుండా పార్టీలకు కొమ్ము కాస్తున్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు పని తీరును మార్చుకోవాలి. ప్రజలు భయపడకుండా ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలి. ప్రజలకు సేవ చేయడానికి ప్రత్యక్ష రాజకీయలలోనే ఉండాల్సిన అవసరం లేదు. ప్రజల ఆకాంక్ష మేరకు అవసరమైతే ప్రత్యక్ష రాజకీయాలలోకి తిరిగి వస్తా. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వాదిగా ప్రజా హక్కులకై పోరాడటానికి ప్రజలకెప్పుడు అండగా ఉంటాలి. ప్రజల చూపించే ఆధారాభినాలను ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకొని సేవ చేస్తాలి అంటూ బాపట్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలులి .తెలియజేసారు,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్.

## తెదేపా కార్యాలయంలో వైభవంగా నూతన సంవత్సర వేడుకలు



నరసాపురం, జనవరి1 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను శనివారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ముందుగా తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చేయించారు. అనంతరం భారీ ర్యాలీతో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని పార్టీలో సుదీర్ఘకాలంగా కార్యకర్తగా కొనసాగుతున్న సీనియర్ కార్యకర్త సిద్ధాని రామారావును పార్టీకి ఆయన చేసిన సేవలను పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నందమూరి యువసేన అభిమాని, తెలుగుదేశం పార్టీ బెహరైన్ కార్యకర్త అయిన లక్ష్మీనారాయణ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండరును పొత్తూరి రామరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నేతలు రాయుడు శ్రీరాములు, అధికారి అనంతరామారావు, కొప్పాడ రవీంద్రనాథ్, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పొన్నాల నాగబాబు, భూపతి నరేష్, గుబ్బల నాగరాజు, నక్కా ఆనంద్, మౌలాలి ఖాన్, శంకు భాస్కర్ నాయుడు, గుగ్గిలపు వీరవెంకట సత్యనారాయణ, మల్లాడి మూర్తి, బర్రె మురళి, మహిళా నేతలు తిరుమాని శశిదేవి, చల్లా పద్మావతి, కొలచన పద్మ, పెమ్మాడి శ్రీదేవి, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



భీమవరం, జనవరి1 (ప్రజాపాలన ప్రతినిధి) :నూతన సంవత్సర వేడుకలను శనివారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో పెద్దఎత్తున ఘనంగా నిర్వహించారు. భీమవరం నియోజకవర్గంకు సంబంధించిన అధికార, ప్రతిపక్షపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు ,అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్నరోజుల్లో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఉదయం 8 గంటలనుండి క్యాంపు కార్యాలయానికి కార్యకర్తలు తరలిరావడంతో భీమవరంలో సందడి నెలకొంది. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ శాసనసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈనూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపీటీసీలు ,తాజా, మాజీ ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. పాస్టర్లు ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## శివంపేట మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రంకు తీరని బాలారిష్టాలు



హైదరాబాద్ 14 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రం కు తీరని కష్టాలు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం శివంపేట గ్రామంలోని మహిళా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ( ఉమెన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్) కు ఆరంభం లోనే బాలారిష్టాలు. ఆగిన పనులు. స్థలం కేటాయించడంలో ఆలస్యం జరిగింది. దీనితో పని ఆలస్యంగా ప్రారంభించబడిందన్నారు. కాంట్రాక్టర్ తో పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మార్చడం దానికి దిమ్మ కట్టించడం జరిగిందన్నారు. 11 కెవి విద్యుత్ వైరు అడ్డుగా ఉండడం తో బిల్డింగ్ స్లాబ్ సెంట్రింగ్ పని ఆగిపోయిందని సంబంధిత అధికారులతో ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్తు శాఖ కు సంబంధిచిన అధికారులకు విజ్ఞప్తి చేశామని సర్పంచ్ తదితరులు ప్రయత్నాలు చేసినా లైన్ మార్చ లేదని అన్నారు. దీని వల్ల బిల్డింగ్ పని ఆలస్యం అవుతుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## క్రిస్మస్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చిన్నారులకు బహుమతుల ప్రధానోత్సవం



ఎర్రుపాలెం జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వ్యాకుల మాత దేవాలయం లో చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సూర్య రిపోర్టర్ కోన రమేష్, సొసైటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి దాతల సహాయంతో చిన్నారులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. అనంతరం చర్చి ఫాదర్ కోన రమేష్, వెంకట్ రెడ్డి లను సన్మానించారు. అనంతరం సంఘ పెద్దలు, సెంట్ ఆన్స్ సిస్టర్స్, ఫాదర్ అంతోని ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్రీను నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి



వికారాబాద్ బ్యూరో 01 జనవరి ప్రజాపాలన : వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీను నాయక్ రోడ్డుప్రమాదంలో మృతి. గతనెల 26 న వివాహం ఉండటంతో సెలవుపై వెళ్లిన శ్రీను నాయక్. కుటుంబంతో కలిసి దేవాలయానికి వెళ్లి తండ్రితో కలిసి ఆటోలో వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఎస్ఐ శ్రీనునాయక్ అక్కడికక్కడే మృతి.



## ప్రజా పాలన స్నేహ క్యాలెండర్ ఆవిష్కరించిన బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత

బోనకల్, జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో బోనకల్ పోలీస్ స్టేషన్ లో ప్రజా పాలన స్నేహ 2022 నూతన క్యాలెండర్ ను బోనకల్ ఎస్ఐ తేజావత్ కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై తేజావత్ కవిత మాట్లాడుతూ పత్రికా విలేకరులు ఇటు ప్రజలకు,అధికారులకు మధ్య వారధిగా ఉంటూ నిజమైన వ్యాఖ్యలను వెలికితీసి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా జర్నలిస్టుల పాత్రలను బాధ్యతలను తెలియపరుస్తున్నారనీ అన్నారు. అనంతరం బోనకల్ మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు, పత్రిక విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తూ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ దొండపాటి వెంకటనారాయణ, మధిర నియోజకవర్గ ప్రజా పాలన స్నేహ స్టాఫ్ రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ,బోనకల్ గ్రామ సర్పంచ్ భూక్యా సైదా నాయక్, బోనకల్ ఎంపీటీసీ గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు, మండల గిరిజన సంఘం కార్యదర్శి అజ్మీరా గోపి, సిఐటియు మండల నాయకులు బోయినపల్లి వీరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి) భూక్య శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులు, విలేకరుల మధ్య క్రికెట్ పోటీ

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ నియోజకవర్గం నూనె తాండూరు పట్టణంలో జనవరి 2న పోలీసులు విలేకరుల మధ్య క్రికెట్ పోటీ జరగనుంది ఈ నెల 2వ తేదీన క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి పోలీసులు జర్నలిస్టులకు సిద్ధంగా తయారవుతున్నాయి రేపు ఉదయం జరిగే ఈ మ్యాచ్ లో గెలుపొందిన దానికి 15 రోజుల ముందు నుండే ప్రాక్టీస్ మొదలు పెట్టారు ప్రతి సంవత్సరం జరిగే క్రికెట్ పోటీలు ఈ సంవత్సరం కూడా జరుగుతున్నాయి.

## జనవరి 16న చొప్పకట్లపాలెంలో జీనియస్ 2022 మొదటి భాగం పరీక్ష



బోనకల్, జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: జీనియస్ 2022 మొదటి భాగం వ్రాత పరీక్ష జనవరి 16న ఆదివారం నాడు చొప్పకట్లపాలెంలో జరుగుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లా కొండల రావు తెలిపారు. అభ్యర్థుల కోరిక మేరకు పరీక్ష తేదీలో మార్పు చేసినట్లు తెలిపారు. జీనియస్ 2022 పోటీలో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు చెల్లించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. వారందరూ తమ ఫోటోతో పాటు వాట్సాప్ నెంబరు, తండ్రి పేరు, ఊరు పేరు, ఏ మీడియం వివరాలు వెంటనే పంపించాలని ఆయన కోరారు. 16న వ్రాత పరీక్ష లో టాప్ 20 గా నిలచిన వారికి వ్యక్తి గత టేలెంట్ షో పది రౌండ్ల తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చొప్పకట్లపాలెంలో గ్రామస్థాయిలో ముగ్గులు, చిన్న పిల్లలకు డాన్స్, పాటలు, పర్యావరణ పరిరక్షణ అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీనియస్ విజయం కోసం హార్థిక, ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైద్యులు పేద ప్రజలకు వైద్యం అందించాలి

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి హైదరాబాద్ రోడ్డు తాండూరు రాజీవ్ గృహకల్ప సమీపంలో జిల్లా ఆస్పత్రి నుండి మాతా శిశు కేంద్రం లోకి హాస్పిటల్ మార్చబడింది ఎమర్జెన్సీ సేవలు బాలింతలకు సేవలు చేయడానికి ఆప్ ప్రారంభమైంది ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రి వైద్యులు పేద ప్రజలకు సేవలు అందించాలని కోరారు విధి నిర్వహణలో వాళ్ళు బాధితులు మర్చిపోకుండా సేవలు అందించాలని కోరారు పాండురంగ శాసనసభ్యులు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నిర్లక్ష్యం చేయకుండా వైద్యం సకాలంలో అందించాలని సకాలంలో వైద్యం అందించే వారు బ్రతికే అవకాశం ఉంటుందని చెప్పారు ఒక్క 1 50 ఎకరాల భూమి ఒక్క 150 పడకల ఆసుపత్రి రాజీవ్ గృహకల్ప సమీపంలో ఏర్పాటు చేసిసేవలు అందించడం ఎంతో ఆనందకరమైన ప్రజలు అన్నారు విశాలమైన ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండండి అని చెప్పారు ప్రజలు గర్తలు తప్పనిసరిగా సేవలు పొందాలని కోరారు అదేవిధంగా ఎమర్జెన్సీ సేవలు కూడా జిల్లా నుండి మార్చబడింది అని తెలిపారు.

## సిపిఎం పార్టీ రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతం చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ లో జనవరి లో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర 3 వ మహాసభలను జయప్రదం చేయాలంటూ సిపిఎం పార్టీ మండల నాయకులు ఆమని గంటి వెంకటేష్ సిపిఎం పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలకు సి ఐ టి యు అసంఘటిత కార్మికులు మహిళా సంఘాలు ను కదిలించి సిపిఎం పార్టీ వైపు ప్రజలను మళ్లీచే విధంగా కృషి చేయాలని ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న పార్టీ సిపిఎం పార్టీ అని ఆయన అన్నారు. డోర్ టు డోర్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ మహాసభలకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఏకం చేయడం కోసం దున్నేవాడిదే భూమి కావాలంటూ నిరంతరం ప్రజల మధ్య నిలిచి నాటి నుండి నేటి వరకు ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించి ఎర్ర జెండా ను ముందుకు తీసుకు పోయే విధంగా సిపిఎం పార్టీ కి కంకణబద్ధులై పనిచేయాలని అని అదే విధంగా రేషన్ కార్డుల మీద అ వృద్యాప్య పింఛన్ మీద ఇవే కాకుండా ఎన్నో సమస్యల పైన వృత్తిదారుల రక్షణ కల్పించే విధంగా సిపిఎం పార్టీ పని చేసిందని ఆయన తెలిపారు. ఎర్రజెండాను ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్ళీ పునర్వైభవం తీసుకరావడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేసి రాష్ట్రం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన జి.వి.ఆర్..



తల్లాడ, జనవరి1 (ప్రజా పాలన న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యను టిఆర్ఎస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు పుష్ప గుచ్చం అందించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో అందరు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు సరికొండ కస్తూరి రాజు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ క్యాంపు కార్యాలయం లో మన తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , జిల్లా సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బూడిద రామిరెడ్డి, వారు మాట్లాడుతూ మన తెలంగాణ పత్రిక పాత్రికేయులు అక్షరాన్ని ఆయుధంగా మార్చి నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న పత్రిక మనం తెలంగాణ పత్రిక అని ఎమ్మెల్యే అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షులు చిలుక బుగ్గ రాములు, మంచాల మండలం పార్టీ అధ్యక్షుడు చీరాల రమేష్, మన తెలంగాణ ఇంచార్జి సదానందం, మంచాల రిపోర్టర్ రంజిత్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎర్రుపాలెం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు దేవరకొండ శిరీష

ఎర్రుపాలెం జనవరి 1 ప్రజాపాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మండల ఎంపిపి దేవరకొండ శిరీష. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంతా కళకళలాడాలని, కొత్త వెలుగులు చూడాలని, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో మెలగాలని ఆ భగవంతుని కోరుతున్నారు.

## దాసరి పేరుతో సేవలు చేయడం స్ఫూర్తిదాయకం..: నటుడు తనికెళ్ళ భరణి



తల్లాడ, జనవరి1 (ప్రజా పాలన న్యూస్):భారతదేశ చరిత్రలోనే చలనచిత్ర రంగంలో మహావైభవాన్ని గడించిన గొప్ప వ్యక్తి దర్శకరత్న స్వర్గీయ దాసరి నారాయణరావు అని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, రచయిత, నటుడు తనికెళ్ళ భరణి అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలపరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన మరియు సాంస్కృతిక సమాఖ్య, శ్రీదాసరి నారాయణరావు శ్రీమతి దాసరి పద్మ మెమోరియల్ నీడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన 2022 క్యాలండర్ ను శనివారం హైదరాబాద్ లో ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రేలంగి నరసింహరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య సభ్యులతో కలసి అయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా తనికెళ్ళ భరణి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి దర్శకరత్న స్వర్గీయ దాసరి నారాయణరావు, శ్రీమతి దాసరి పద్మ దంపతుల స్మారకార్థం స్మారక సమాఖ్య ను స్థాపించి వారి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్పవిషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సభ్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రేలంగి నరసింహారావు, ప్రముఖ జర్నలిస్ట్ ప్రభు, దాసరి పద్మ స్మారక యువజన మరియు సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్, కార్యదర్శి తిగుళ్ళ నరసింహారావు, కొడైరెక్టర్ అడపాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు విషాదంగా మారకుండా చూడాలి: జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి






వికారాబాద్ బ్యూరో 01 జనవరి ప్రజా పాలన : నూతన సంవత్సర వేడుకలు విషాదంగా మారకుండా చూడాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీస్ సిబ్బందికి అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సోదరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు విధులు నిర్వహించి అలసిపోకుండా ఉదయం డిపిఓకు ఉల్లాసంగా ఉత్సాహంగా వచ్చి విధుల్లో చేరటం అభినందిస్తున్నానని పేర్కొన్నారు పోలీస్ ఉద్యోగం అంటే సాహసంతో కూడుకున్న ఉద్యోగమని వివరించారు బందోబస్తు విధులు నిర్వహిస్తూ ఆటో కుటుంబాన్ని ఇటు ప్రజలను సమానంగా రక్షించుకోవాలని సూచించారు పోలీస్ సిబ్బంది కుటుంబ వేడుకలకు కూడా హాజరు కావడం లేదని సహనం కోల్పోకుండా విధులు నిర్వహిస్తున్నారు రు రు 2021 సంవత్సరం కంటే కొత్త సంవత్సరంలో అన్ని కేసులను తగ్గించే విధంగా కృషి చేద్దామని ఆకాంక్షించారు పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులు పోలీసులు భరోసా కల్పిస్తారని నమ్మకాన్ని కోల్పోనివ్వరాదని సూచించారు పోలీసుల్ని నమ్మి పోలీస్ స్టేషన్కు వచ్చే వారితో ఎలాంటి వర్గ భేదాలు లేకుండా ప్రతి ఫిర్యాది కి న్యాయం చేయాలని స్పష్టం చేశారు పోలీస్స్టేషన్ పరిసర ప్రాంతం శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని హితవు పలికారు ప్రతి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేసి చార్జిషీట్ చేయాలని చెప్పారు అధికారులు తమ దగ్గర ఉన్న పెండింగ్ కేసులను పూర్తి చేయాలని సూచించారు ఫంక్షనల్ బట్టతలపై ప్రతి అధికారి దృష్టి పెట్టాలని సంబంధిత వర్టికల్ పోలీస్ అధికారులకు ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఆత్మహత్య కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు ప్రజలకు రోడ్డు ప్రమాదాలు ఆత్మహత్యలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు కేసుల పరిష్కారం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నిర్మొహమాటంగా తమ ఉన్నత అధికారులకు తెలపాలని సూచించారు భూమి క్రాన్ వైరస్ వేగంగా వ్యాపిస్తున్న తరుణంలో జిల్లా ప్రజలు మాస్కు ధరించి టీచర్లు వారి భౌతిక దూరం పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం ఏ రషీద్ వికారాబాద్ డిఎస్పి సత్యనారాయణ పరిగి డిఎస్పీ శ్రీనివాస్ తాండూర్ డిఎస్పి లక్ష్మీనారాయణ ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ జిల్లాలోని ఇన్స్పెక్టర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐ జిల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 02, జనవరి 2022


## సాంత్వన లేని 'గుజరాత్'

1984 సిక్కుల ఊచకోతపై 1999లో సోనియా గాంధీ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. 2005లో మన్మోహన్ సింగ్ సిక్కులకే కాదు యావద్భారతీయులకు క్షమాపణ చెప్పారు. 2002 గుజరాత్ మారణకాండపై నరేంద్ర మోదీ ఇంతవరకు క్షమాపణలు చెప్పక పోవడం అలా ఉంచి ఆయనలో అసలు ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తమవడంలేదు. రెండు దశాబ్దాల క్రితం మోదీ పహరాలో సంభవించిన ఆ మారణ కాండ ఇప్పటికీ మన గణతంత్ర రాజ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతూనే ఉంది. కొత్త ఏడాది అనేక వార్షికోత్సవాల సంవత్సరం. శ్రీఅరబిందో 150వ జయంతి, సహాయ నిరాకరణోద్యమంలో మహాత్మా గాంధీ అరెస్టుకు నూరేళ్లు, ఎనిమిది దశాబ్దాల క్విట్ ఇండియా ఉద్యమం, భారత స్వాతంత్ర్య అమృతోత్సవం, ప్రథమ సార్వత్రక ఎన్నికల 70వ సంవత్సర వేడుకలు, ఆరవై ఏళ్ళ భారత్%--%చైనా యుద్ధం... ఇత్యాది వార్షికోత్సవాలన్నిటినీ ప్రధానమంత్రి, ఆయన ప్రభుత్వమూ సమధికోత్సాహంతో నిర్వహిస్తాయనడంలో సందేహం లేదు. ప్రతి వేడుకనూ నరేంద్ర మోదీ వ్యక్తిపూజను సరికొత్త స్థాయికి తీసుకువెళ్ళడానికి తప్పక ఉపయోగించుకుంటారు. శ్రీఅరబిందో ఆధ్యాత్మిక ఔన్నత్యం, స్వాతంత్ర్య వీరుల పోరాటాలు, త్యాగాలుబీ భారత ప్రజాస్వామ్య సంప్రదాయాల పురాతన మూలాలుబీ శత్రువు కాచుకుని ఉన్నప్పుడు మన వీర సైనికులను సర్వసన్నద్ధ పరిచి, దేశ సరిహద్దుల పరిరక్షణకు ప్రభుత్వ దృఢ సంకల్పం మొదలైన అంశాలపై ప్రధానమంత్రి ఉద్రూత లూగించే ప్రసంగాలు వెలువరించడం ఈ వార్షికోత్సవాల విశిష్టతలుగా ఉండడం ఖాయం. అయితే ఒక వార్షికోత్సవం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించి తీరాలి. బహుశా అది ఈ ఏడాది నరేంద్ర మోదీ అధికారిక కార్యక్రమాల జాబితాలో ఉండకపోవచ్చు. 2002 ఫిబ్రవరి– మార్చిలో చోటుచేసుకున్న గుజరాత్ మతోన్మాద అల్లర్లకు 2022లో ఇరవై ఏళ్లు నిండుతాయి. ఆ ఘటనను 'అల్లర్లు' గా పేర్కొనడం సభ్యోక్తి మాత్రమే అవుతుంది. వాస్తవానికి ఆ సంఘటనలు 'సామూహిక హత్యాకాండ' గా పరిగణించి తీరాలి.. ఎందుకంటే ఆ దారుణ హింసాకాండ ప్రధానంగా ఒక మైనారిటీ మత సమూహం (ముస్లింలు) లక్ష్యంగా సంభవించింది. 2002లో గుజరాత్‌లో ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన మారణకాండ, అంతకు ముందు పద్దెనిమిదేళ్ల క్రితం 1984లో ఢిల్లీలో సిక్కులకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న మారణకాండ మధ్య కొన్ని సాదృశ్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 1984లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీని ఆమె అంగరక్షకులు కాల్చి చంపారు. హంతకులు సిక్కు మతస్థులు. ఇది, సిక్కులపై పైశాచిక ప్రతీకారానికి పురిగొల్పింది ఇందిర హత్యతో ఎటువంటి సంబంధంలేని అమాయక సిక్కులను ఊచకోత కోశారు. 2002లో సబర్మతీ ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన ఒక బోగీలోని 59 మంది యాత్రికులు సజీవంగా దహనమయ్యారు. ఈ దారుణంతో ఎటువంటి సంబంధం లేని వేలాది అమాయక ముస్లింలు పైశాచిక ప్రతీకారానికి గురయ్యారు. ఈ రెండు దారుణాలలోనూ ప్రభుత్వ యంత్రాంగమూ, అధికారపక్షమూ ఆ హింసాగ్నులు దావానలంలా వ్యాపించడానికి దోహదం చేశాయి. మైనారిటీ మతస్థులకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన అల్లర్లు సామాహిక మారణ కాండగా పరిణమించాయి. మైనారిటీ మతస్థులను ఆ హింసాకాండకు ఉద్దేశపూర్వకంగా లక్ష్యం చేసుకోవడం జరిగింది. ఢిల్లీలోనూ, గుజరాత్‌లోనూ సామూహిక హత్యాకాండలు జరిగినప్పుడు అధికారంలో ఉన్న రాజకీయవేత్తలు– ఢిల్లీలో ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ, గుజరాత్‌లో ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ– వాటి నుంచి రాజకీయ లబ్ధిని పొందారు. ఆ సంఘటనల వెన్వెంటనే జరిగిన ఎన్నికల ప్రచార సభలలో రాజీవ్, మోదీలు మైనారిటీ మత వర్గాలపై నానా అపవాదులు మోపారు. ఢిల్లీ, గుజరాత్ మారణకాండల మధ్య సాదృశ్యాలేకాదు, కొన్ని తేడాలూ ఉన్నాయి. కాంగ్రెస్ అంతిమంగా సిక్కులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించింది. అనుతాపం చెందింది. ఆలస్యంగానే అయినా కాంగ్రెస్ వైఖరిలో చిత్తశుద్ధితో కూడిన మార్పు వచ్చింది. 1999లో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టిన కొద్ది రోజులకు సోనియాగాంధీ అమృత్‌సర్‌లోని స్వర్ణాలయాన్ని సందర్శించి 1984 మారణకాండ పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. క్షమాపణలు మాత్రం చెప్పలేదు. అయితే 2004లో కాంగ్రెస్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధానమంత్రి బహిరంగంగా క్షమాపణ చెప్పారు. 2005 ఆగస్టులో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్లమెంటులో మాట్లాడుతూ సిక్కులకు క్షమాపణలు చెప్పేందుకు తనకు ఎలాంటి సంకోచం లేదని స్పష్టం చేశారు. సిక్కు మతస్థులకే కాదు, యావత్ భారత్ జాతికి క్షమాపణలు చెబుతున్నానని ఆయన అన్నారు. మన రాజ్యాంగంలో సుప్రతిష్ఠితం చేసిన జాతీయత భావనకు 1984 ఘటనలు పూర్తిగా విరుద్ధమైనవని మన్మోహన్ అన్నారు. వాస్తవానికి, మన్మోహన్ క్షమాపణలు చెప్పే నాటికే సిక్కులు తమకు జరిగిన అన్యాయాన్ని మరచిపోయి విశాల భారత జాతితో మమేకమయ్యారు. 2005 ఏప్రిల్‌లో నేను పంజాబ్‌ను సందర్శించాను. సిక్కు ఉపాధ్యాయులు కొంతమందితో మాటా మంతీ జరిపాను. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా, జనరల్ జెజె సింగ్ సైనిక దళాల ప్రధానాధికారిగా, మాంటెక్ సింగ్ అహ్లూవాలియా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నందున తమను అంటే సిక్కులను భారత రిపబ్లిక్‌లో సమాన పౌరులుగా పరిగణిస్తారనే భరోసా ఏర్పడిందని ఆ ఉపాధ్యాయులు చెప్పారు. కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగా మూడు అత్యున్నత పదవులలో సిక్కులను నియమించలేదు. అయితే మన్మోహన్, జెజె సింగ్, అహ్లూవాలియాల నియామకాలు సిక్కులపై విశేష స్థాయిలో ఒక ప్రతీకాత్మక ప్రభావాన్ని చూపాయి. 1984 మారణకాండ పట్ల సిక్కుల మనస్తాపం రెండు దశాబ్దాలకు పూర్తిగా కాకపోయినప్పటికీ చాల వరకు తీరిపోయింది. అయితే గుజరాత్ ముస్లింలు 2002లో వలే ఇప్పటికీ భయాందోళనలు, అభ్రతా భావంతో బతుకుతున్నారు. నిజం చెప్పాలంటే 2002లో కంటే వారిప్పుడు మరింత ఎక్కువ అభద్రతకు లోనవుతున్నారు. నరేంద్ర మోదీ ఇంతవరకు క్షమాణపలు చెప్పలేదు. ఆ దారుణ ఘటనల పట్ల ఆయనలో ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తమవడం లేదు. మోదీ, ఆయన పార్టీ, గతంలో మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అనుసరించిన వైఖరికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ తమకు ఉన్న అధికారాల ఆధారంతో మెజారిటీవాద పాలనను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ పాలనలో భారత్‌కు ఒక ముస్లిం ప్రధానమంత్రి, భారత సైనిక దళాలకు ఒక ముస్లిం జనరల్ నాయకత్వం వహించడాన్ని ఊహించలేం. బీజేపీకి లోక్‌సభలో 300 మందికి పైగా ఉన్న ఎంపీలలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనార్హం. ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ తన 'రాజ్‌ధర్మ'ను సక్రమంగా నిర్వర్తించకపోవడం వల్లే 2002 మారణకాండ సంభవించిందని నాటి ప్రధాని వాజపేయి అభిప్రాయపడ్డారు. అయితే అధికారంలో ఉన్న రాజకీయవేత్త చేయవలసిందేమిటనే విషయమై నరేంద్ర మోదీ అవగాహన పూర్తిగా భిన్నమైనది.

## రోదసి విహార యాత్రలు.. పర్యావరణ విధ్వంసకాలు..



ఇటీవల కాలంలో నిర్వహించిన రోదసి విహార యాత్రలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ప్రపంచ కుబేరులైన జెఫ్ బెజోన్, రిచర్డ్ బ్రాన్‌సన్ తాము రూపొందించిన స్పేస్ క్రాఫ్ట్ ద్వారా రోదసి విహార పర్యటనకు వెళ్లివచ్చారు. మరో అపర కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా తన స్పేస్ ఎక్స్ సంస్థ ద్వారా రోదసి విహార యాత్ర నిర్వహించాడు. చూడడానికి సైంటిఫిక్ అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ రోదసి విహార యాత్రలు అనే కాన్సెప్ట్ పెరిగితే పర్యావరణానికి పెద్ద హాని జరగనుంది. ఇప్పటికే ప్రపంచంలో అత్యంత ధనవంతులుగా ఉన్న ఒక్క శాతం ప్రజలు పర్యావరణానికి తీవ్ర హాని చేస్తున్నారు. ప్రపంచ జనాభాలో సగం మంది విడుదల చేసే కర్బన ఉద్గారాల కన్నా ఈ ఒక్క శాతం ధనవంతులు విడుదల చేసే కర్బన ఉద్గారాలు రెండింతలు అధికంగా ఉన్నాయి. తాజా రోదసి విహార యాత్రలు కూడా అత్యంత ధనవంతులు మాత్రమే చేయగలరు. వీరి వినోదం, ఉల్లాసం కోసం జరపబోయే పర్యాటక యాత్రలు ప్రపంచ మానవాళికి ప్రళయంలా మారనున్నాయి.

ఒక రోదసి ప్రయాణీకుడు వంద కోట్ల జనాభా కన్నా ఎక్కువ నష్టకారి

ఇటీవల విడుదల చేసిన ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం రోదసిలో ఒక స్పేస్ క్రాఫ్ట్ 11 నిమిషాలు పాటు ప్రయాణించడానికి ఒక ప్రయాణీకుడికి 75 మెట్రిక్ టన్నుల కర్బన ఉద్గారాలను వదులుతుంది. వాస్తవానికి ఇది కూడా చాలా తక్కువగా వేసిన లెక్క. ఒక అంచనా ప్రకారం ఒక ప్రయాణీకుడికి దాదాపు 200 మెట్రిక్ టన్నుల నుండి వెయ్యి మెట్రిక్ టన్నుల వరకు కర్బన ఉద్గారాలు విడుదల అవుతాయి. అంటే అత్యంత ధనవంతుడు రోదసిలో తన విహార యాత్ర కోసం దాదాపు 200 మెట్రిక్ టన్నుల కార్బన్‌ను విడుదల చేసి భూ ఆవరణాన్ని విషతుల్యం చేస్తున్నాడు. అదే ప్రపంచ జనాభాలో వంద కోట్ల మంది జనాభా విడుదల చేసే కర్బన ఉద్గారాలు ఏడాదికి కేవలం ఒక కోటి మెట్రిక్ టన్నుల కన్నా తక్కువగానే ఉంటున్నాయి. ఒక ధనవంతుడి రోదసి విహార యాత్ర ప్రపంచ జనాభా మొత్తం ఏడాది పాటు విడుదల చేసే కర్బన ఉద్గారాల కన్నా దాదాపు వంద రెట్లు ఎక్కువగా ఉంటుంది. మొదటి రోదసి విహార యాత్రలను విజయవంతంగా పూర్తి చేసిన పై ముగ్గురు అపర కుబేరులు దీన్నొక పర్యాటక వ్యాపారంగా మార్చే పనిలో ఉన్నారు. అందులో ఒక సంస్థ రోదసిలో ఒక హెూటల్‌నే నిర్మించాలని ఆలోచిస్తున్నది. ఈ రోదసి హెూటల్‌లో మూడు వందల మంది పర్యాటకులు, వంద మంది సిబ్బంది ఉంటారు. ఇక ఇటువంటి ప్రయోగాల ద్వారా పర్యావరణానికి ఎంత నష్టం జరుగుతుందో ఊహకే అందని విషయంగా ఉంది.

విలాసాల కోసం విషాన్ని కక్కుతున్నారు

ప్రపంచ జనాభాలో ఒక్క శాతం అత్యంత ధనవంతులు తమ విలాసవంతమైన జీవితంతో ప్రకృతితో చెలగాటమాడుతున్నారు. వీరు ఉన్నది ఒక్క శాతమే అయినా వీరి దర్జాతో కూడిన జీవన విధానం మొత్తం కర్బన ఉద్గారాల్లో 15 శాతం మేరకు కారణమౌతున్నారు. గత 25 ఏళ్ల కాలంలో వీరి ద్వారా విడుదలౌతున్న కర్బన ఉద్గారాలు 60 శాతం మేరకు పెరిగాయి. ప్రపంచ జనాభాలో అత్యంత ధనవంతులైన 10 శాతం జనాభా అయితే మొత్తం ఉద్గారాల్లో 52 శాతం విడుదల చేస్తున్నారు. ఈ ధనవంతులు తమ ఖరీదైన, విలాసవంతమైన జీవితం ద్వారా పర్యావరణం లోకి విషాన్ని కక్కుతున్నారు. ఒక్కొక్కరికి నాలుగైదు కార్లు, బంగళాలు, ప్రయివేట్ హెలికాప్టర్లు, విమానాలు, క్రూయిజ్ షిప్‌లు.. ఇలా విలాసవంతమైన జీవితం వారికి సుఖాన్ని ఇస్తుందేమో కానీ భూమాతకు విషాన్ని పంచుతోంది. ధనవంతులు ఎక్కువగా కొనే ఎస్‌యువి కార్లు ప్రపంచం మొత్తంలో 2010లో 3.5 కోట్లు ఉండగా ప్రస్తుతం అవి 20 కోట్లకు పెరిగాయి. మామూలు కార్ల కన్నా ఎస్‌యువి కార్లు ఎక్కువ కార్బన్‌ను విడుదల చేస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా 22 వేల ప్రయివేట్ విమానాలు ఉన్నాయి. ఒక్క అమెరికా లోనే 12 వేల విమానాలున్నాయి. వీటి ద్వారా వచ్చే కర్బన ఉద్గారాల కారణంగా ఒక్క శాతం అత్యంత ధనవంతులు 15 శాతం మేర కాలుష్యానికి కారణమౌతున్నారు. ఒక పక్క తాగడానికి రక్షిత మంచి నీరు లేక ఎంతోమంది చనిపోతుంటే ఈ ధనవంతులు తమకున్న ప్రతి ఇంట్లోనూ ఒక స్విమ్మింగ్ పూల్ కట్టించుకొని నీటిని వృధా చేస్తున్నారు. ప్రపంచంలో ప్రతి ముగ్గురిలో ఒక్కరికి సురక్షిత మంచినీరు దొరకడం లేదు. కానీ మరోవైపు ఒక స్విమ్మింగ్ పూల్ నిర్వహణ ద్వారా 60 వేల గ్యాలన్ల (4 లీటర్లు ఒక గ్యాలన్) నీరు వృధా అవుతోంది. అదే ఒక సాధారణ కుటుంబం రోజుకు 152 లీటర్ల నీటిని మాత్రమే వాడుకుంటోంది. ధనవంతుల విలాసవంతమైన జీవితం పర్యావరణానికి తీవ్ర హాని కల్గిస్తోంది. అదే విధంగా భూమండలం పైన సాధారణ ప్రజానీకానికి మృత్యు ఘంటికలను మోగిస్తోంది.

పర్యావరణ కాలుష్యం కూడా ఒక వర్గ సమస్యే

వర్గ పోరాటం ద్వారా సమసమాజ స్థాపనకు పాటుపడే వామపక్ష శక్తులన్నీ పర్యావరణ కాలుష్యాన్ని కూడా ఒక వర్గ సమస్యగా చూడాలి. ఎందుకంటే పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల నష్టపోతున్న వారిలో అత్యధికులు శ్రామికులు, కర్షకులు, కార్మికులే. అత్యంత ధనవంతుల ధన దాహం ఒకవైపు, విలాసవంతమైన జీవన విధానం మరోవైపు పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. కర్బన ఉద్గారాల కారణంగా భూతాపం పెరగడం, సముద్ర మట్టాలు పెరగడం, ఉష్ణోగ్రతలు భరించలేని స్థాయికి రావడం, భూకంపాలు, సునామీలు రావడం వీటిన్నింటి వల్లా ఎక్కువ నష్టపోయింది శ్రామికులు, కార్మికులే. 2019 వేసవి కాలంలో వీచిన వడగాల్పుల కారణంగా బీహార్‌లో ఒక్క రోజులోనే 40 మంది చనిపోయారు. వీరంతా కర్షకులు, కార్మికులే. రానున్న దశాబ్ద కాలంలో దక్షిణాసియా, ఆఫ్రికాలలో వాతావరణ మార్పుల వల్ల 17 కోట్ల మంది పిల్లలు ప్రమాదంలో పడనున్నారు. వీరంతా కార్మికులు, మధ్యతరగతి కుటుంబాల పిల్లలే. చాలా ఏళ్ల తర్వాత 2019లో ఆకలి సూచి పెరిగింది. రానున్న ఏళ్లలో ఆహారోత్పత్తి 30 శాతం మేరకు పడిపోనుంది. ఆహారానికి 98 శాతం డిమాండ్ పెరగనుంది. 2050 నాటికి 50 శాతం మంది ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కోనున్నారు. ఈ సమస్యలన్నింటికి మొదట ప్రభావితమయ్యేది కార్మిక, కర్షకులే. కాబట్టి ఇప్పటి నుండే మేల్కొనాలి.

## రాష్ట్రంలో ధాన్యం రైతు విలవిల

ఏ పంట వేస్తే లాభం రాకపోయినా నష్టం రాకుండా చేయగలమో ప్రభుత్వాలు చెప్పడం లేదు. మరి రైతు ఏం పండించాలి? వ్యవసాయం వలన బతకడం కష్టం గనుక రైతు తన పిల్లలను వ్యవసాయంలో ఉంచడం లేదు. భూమి అమ్మైనా చదివించి ఎక్కడైనా బతకమని పంపించేస్తున్నారు. రైతులను ఉద్ధరిస్తామని బాసలు చేసిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉద్ధరణ ఇలా సాగుతుండగా టిడిపి కనీస స్పందన లేకుండా కునుకుతోంది. రైతులను దోచుకు తింటున్న రైస్ మిల్లు యజమానులు ఈ పార్టీల మనుషులే. పైగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలలో అత్యధికులు ఈ పార్టీల వాళ్ళే. రైతుకు ధర రానిస్తారా? కనుక రైతు ఆ పార్టీల మీద ఆధార పడకుండా తన పోరాటాన్ని నమ్ముకోవాలి. తక్షణమే ధాన్యం మద్దతు ధరకు సేకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దుర్భరంగా వుంది. కౌలురైతులు మరింత దుస్థితిలో వున్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రకృతి విపత్తులు తోడవడంతో దెబ్బతిన్న రైతులు కోలుకోలేకపోతున్నారు. సాగునీటి వనరులు మెరుగుపర్చడం లేదు. ఉన్న సాగునీటి వనరులతో చేస్తున్న సేద్యం వర్షాలకు దెబ్బతింటోంది. ఈ ఏడాది అధిక వర్షాలకు ధాన్యం పంట పాడైంది. వ్యవసాయ ఖర్చు పెరిగింది. ధాన్యం గింజ వదలకుండా కొంటామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటిస్తున్నారు. ఎమ్మెల్యేలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు పత్రికల్లో దర్శనమిస్తున్నారు. నూర్పులు జరుగుతున్నా, ప్రభుత్వం అత్యధిక ప్రాంతాల్లో ధాన్యం కొనడంలేదు. రైతును రైస్ మిల్లర్లు, బ్రోకర్లు దోచుకునేందుకు లైసెన్సులు ఇచ్చేస్తున్నది. రైతులు ఐక్యంగా కదిలి పోరాడి ప్రభుత్వంతో ధాన్యం కొనిపించాలి.

ఒట్టి మాటలు వద్దు – ధాన్యం కొనుగోలు చేయాలి

నెల నుండి రైతు చేతికి ధాన్యం వస్తున్నది. కోత సమయంలో వర్షాలతో రైతు అష్టకష్టాలు పడి ధాన్యం కళ్లాలకు తేవాల్సి వచ్చింది. ఖర్చు రెండింతలు పెరిగింది. ధాన్యం రంగు మారింది. రైతుల్లో 70 శాతం కౌలు రైతులు. వీరి బాధలు అన్నీఇన్నీ కావు. కష్టపడి పండించిన రైతు ధాన్యం కొంటామని ప్రకటనలు తప్ప కొనుగోలుచేసి ప్రభుత్వం భరోసా కల్పించలేకపోతోంది. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొంటున్నట్లు చెబుతున్న మాటల్లో వాస్తవం లేదు. క్షేత్ర స్థాయిలో తిరిగిచూసిన వారికి కొనుగోలు కేంద్రాల పని తీరు అర్ధమవుతోంది. మోడీ ధాన్యం సేకరించవద్దంటున్నాడు. జగన్ మోహన్ రెడ్డి కొనడం లేదు. ఇద్దరూ కలిసి రైతును సర్వనాశనం చేసేలా వున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనాలంటే రైతులు దండెత్తాల్సిందే. ధాన్యం కొనాలని రైతు భరోసా కేంద్రాల ముట్టడి, ధాన్యం కొనేంత వరకు గ్రామ సచివాలయాల దిగ్బంధం వంటివి చేయాల్సి వస్తుంది. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం బుడతనాపల్లిలో రైతు సంఘం నాయకత్వంలో ఈ తరహా పోరాటం చేయడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ధాన్యం కొంటున్నారు. ప్రతీ గ్రామంలో రైటతులంతా పోరాడితే ప్రభుత్వం కొని తీరుతుంది. రైతును ఏ ప్రభుత్వమూ రక్షించదు. రైతులే పోరాడి తమను తాము రక్షించుకోవాలి. రైతు పోరాటానికి రైతు సంఘం అండగా వుంటోంది.

ప్రకటించిన ధర చెల్లించేవరకు పోరాడాలి

ప్రభుత్వం రైతు నుండి ధాన్యం కొనకుండా బ్రోకర్లను ప్రోత్సహిస్తున్నది. మిల్లులకు నేరుగా ధాన్యం తీసుకుపొమ్మంటూ ఉచిత సలహా ఇస్తున్నది. ప్రభుత్వ మద్దతుతో బ్రోకర్లు, మిల్లు యజమానులు రైతును దారుణంగా దోచేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో రంగు మారిన ధాన్యం మొదలు మంచి ధాన్యం వరకు 77 కిలోల ధాన్యం రూ.900 నుండి రూ.1200కు కొంటున్నారు. ప్రభుత్వం క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.1950 ప్రకటించింది. ఆ ప్రకారం కిలోకు రూ. 19.50 రైతుకు చెల్లించాలి. 77 కిలోలకు రూ. 1500 చెల్లించాలి. కానీ రైతుకు రూ. 900 నుండి రూ. 1200 చెల్లిస్తున్నారు. 77 కిలోలకు రైతు నుండి రూ.300 నుంచి రూ. 600 వరకు దోచేస్తున్నారు. ఇది రైతును లూటీ చేయడం కాదా? విజయనగరం జిల్లాలో క్వింటాల్‌కు రెండు నుండి మూడు వందలు కొట్టేసే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా జిల్లాకు ఈ దోపిడీ తీరు మారుతున్నది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇచ్చినంత వరకు రైతులు పోరాడాలి. తక్కువ ధరకు అమ్మకుండా కనీస మద్దతు ధర సాధించుకొనే వరకు ధాన్యం అమ్మకుండా రైతు నిలబడాలి.

ఎన్ని రకాల దోపిడీ ?

ధర చెల్లింపులో తేడాలు ఇలా వుంటే, తూకం లోనూ మరిన్ని మోసాలు బయటపడుతున్నాయి. 75 కిలోలకు బదులు 77 నుండి 80 కిలోల వరకు ధాన్యం తీసుకుంటున్నారు. అనగా రెండు నుండి ఐదు కిలోలు అదనంగా తీసుకుంటున్నారు. కిలో రూ.19.50లు ప్రభుత్వ మద్దతు ధర గనుక రైతు నుండి రూ. 39 నుండి రూ. 98 కాజేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కిలోల బస్తా వాడుతున్న చోట బస్తా బరువుతో కలిపి 41 కిలోలు తీసుకోవాలి. కానీ 43 కిలోల వరకు తీసుకుంటున్నారు. అనగా క్వింటాలుకు 5 కిలోలు అదనంగా తీసుకుంటున్నారు. ఈ విధంగా రైతు నుండి రూ. 100 కాజేస్తున్నారు. గోనె సంచి బరువు 700 గ్రాములు. మైకా/సింథటిక్ సంచి 150 గ్రాముల బరువుంటుంది. కానీ రెండింటికీ రైతు నుండి బస్తాకి కిలో ధాన్యం చొప్పున అదనంగా తీసుకుంటున్నారు. 75 కిలోలకు గాను 80 కిలోలు తీసుకుంటున్న చోట...ఒక్క మైకా సంచిలో తీసుకువెళ్ళినా...అదనపు బరువుగా రెండు కిలోలు ధాన్యం తీసుకుంటున్నారు. ఇక్కడ మరో కిలోన్నరకి 33 రూపాయలు లాగేస్తున్నారు. టన్ను ధాన్యానికి వే బ్రిడ్జి దగ్గర 5 కిలోలు కోసేస్తున్నారు. రైతు నుండి మరో రూ. 100 వరకు కాజేస్తున్నారన్నమాట. రైతును కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తోలమంటున్నారు. క్వింటాలుకు రూ. 28 చొప్పున ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను కొనుగోలు కేంద్రాలు కాజేస్తున్నాయి. రైతుకు చెల్లించాల్సిన దానిని అధికార్లు, ఎమ్మెల్యేలు పంచుకుంటున్నారు. ఇక తూకంలో మోసాలకు అంతే లేదు. రైతును వ్యాపారుల దోపిడీకి ప్రభుత్వం బలిచేస్తున్నది.

ఖర్చులకే చాలక భూమి పడావు

ధాన్యం రైతుకు పెట్టిన పెట్టుబడి కూడా గిట్టుబాటు కావడం లేదు. విజయనగరం జిల్లాలో సుధీర్ అనే రైతు వరి సాగుకు ఎకరానికయ్యే ఖర్చులు వివరంగా రాశాడు. గొర్రెల మంద, ఆకుమడి తయారు చేయడం, విత్తనం, ఎరువులు, పురుగు మందులు, గాబు మందు, దమ్ము, ఉడుపు, కోత, నూర్పిడి, రైస్ మిల్లుకు తోలుడుతో అన్ని ఖర్చులు ఎకరం వరి పంటకు రూ. 43,750 తేలింది. ఈ సంవత్సరం తుఫాన్లు వలన చేలు పడిపోవడం, చెడిపోవడం వలన కోత, మూత, నూర్పిడి ఖర్చు రెట్టింపు పెరిగింది. ఈ ఖర్చులు జిల్లా జిల్లాకు మారతాయి. సుధీర్ ఒక కూలికి రూ.300 లెక్కగట్టాడు. అదే కూలికి తూర్పు గోదావరిలో రూ. 500 పైనే ఉంది. పంట సరాసరి 20–25 బస్తాల మధ్య ఉంటుంది. ఈ సంవత్సరం 20 బస్తాలు దిగుబడి అనుకుంటే అందుకు రైతుకు రూ.29000 ఆదాయం వస్తుంది. రైతు 10 – 15 వేల రూపాయలు నష్టపోతున్నాడు. పంట పండించడమే నష్టం అనే నిర్ధారణకు వచ్చిన రైతులు ఈ సంవత్సరం లక్షల ఎకరాలు సాగు కూడా చేయకుండా పడావు పెట్టారు.

కౌలు రైతుకు ఆత్మహత్యే శరణ్యం

కూలి మీద బతకడం కంటే భూమి కౌలుకు తీసుకొని రైతుగా జీవించడం గౌరవప్రదంగా భావించి చాలా మంది విషవలయంలో చిక్కుకుంటున్నారు. రాష్ట్రంలో భూమి సారాన్ని బట్టి ధాన్యం పండే భూమికి ఎకరాకు 14 బస్తాల నుండి 28 బస్తాల వరకు కౌలు చెల్లిస్తున్నారు. సాధారణ పరిస్థితుల్లోనే కౌలుదారుకు ఏమీ మిగలడం లేదు. కరువు, వరదలు, తుఫాన్లు, విత్తన మోసాలు తదితర పరిస్థితుల్లో కౌలు రైతు పూర్తి నష్టాల పాలవుతున్నాడు.

## అట్టహాసంగా ప్రారంభమైన, రాష్ట్ర స్థాయి పోలు రాధా ఎడ్ల పందాల పోటీలు



చీరాల (ఒంగోలు) : నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని, చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీ, బోయిన వారి పాలెం గ్రామంలో, రాష్ట్ర స్థాయి పో లు రాధా ఎడ్ల పందాలు పోటీలు, శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో, అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన కేశవులు, రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డ్ కమిటీ చైర్మన్ కావూరి రమణారెడ్డి , మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుద్దంటి చంద్రమౌళి లు, ముఖ్య అతిథులుగా హాజరై ఎడ్ల పందేలను ప్రారంభించారు. అనంతరం ఎడ్లను అదిలిస్తూ, నిర్వాహకులను పోటీ దా రులను ఉ త్సాహపరిచారు. ఈపురుపాలెం, బోయిన వారి పాలెం గ్రామాలతోపాటు, పరిసర గ్రామాల ప్రజలు, పలు జిల్లాల నుండి వచ్చిన పోటీదారులు, పెద్ద సంఖ్యలో హాజరై, ఎంతో ఆసక్తిగా పోటీ లు తిలకించారు. తొలి అయిదుస్థానాల్లో నిలిచే ఎడ్ల జతల యజమానుల కు వరు సగా... రూ. 20 వేలు, రూ. 15 వేలు, 10 వేలు, రూ.ఏడు వేలు, రూ. అయిదు వేలు చొప్పున ఇవ్వనున్నట్లు, నిర్వాహకులుశ్రీకృష్ణ యాదవ్ యూత్ సభ్యులు ప్రకటించారు. స్థానిక బాల గణపతి యూత్ సహకారంతో, పోటీ దారులకు భోజన వసతి ఏర్పాట్లు చూశారు.





## పర్చూరు వైసిపి ఇన్చార్జి కి పోలీస్ అధికారుల శుభాకాంక్షలు



పర్చూరు(ఒంగోలు) : ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో, సర్కిల్ పరిధిలోని పర్చూరు, ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు, జే.పంగులూరు, చిన్నగంజాం మండలాల పోలీస్అధికారులు, పర్చూరు వైసిపి ఇన్చార్జి రావి రామనాథంబాబు కు, నూతన సంవత్సర శు భా కాంక్షలు తెలియజేశారు. తొలుత పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్లు స్వయంగా తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .



## పెడబ్ల్యూడి మైదానంలో కన్నుల విందుగా..

# ప్రారంభమైన పుస్తక మహోత్సవం



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) :జ్ఞానసముపార్జనకు పుస్తక పఠనాన్ని మించింది లేదన్నది జగమెరిగిన సత్యం. అటువంటి పుస్తక మహోత్సవం విజయవాడ నగరం నడిబొడ్డున పిడబ్ల్యుడి మైదానములో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ 32వ పుస్తక మహోత్సవంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న విధంగానే స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్నేహ గ్రూప్ బహుజన పుస్తకాల స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం కూడా పుస్తక మహోత్సవం నందు 144 వ నెంబర్ గల స్టాల్ స్నేహ గ్రూపుకు కేటాయించారు . ఈ పుస్తక మహోత్సవ ప్రారంభ కార్యక్రమం సందర్భంగా స్నేహ గ్రూప్ స్టాల్ ను అడిషనల్ ఎస్పీ ఎస్ సి బి విజయవాడ మోకా సత్తిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మొదటగా బహుజన ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలతో అలంకరించి తదనంతరం స్టాల్ ను సత్తిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ ఆలోచనా విధానం ప్రకారం పుస్తకం లేక చదువు ఆగకూడదనే సదుద్దేశంతో 21 సంవత్సరాల క్రితం నెలకొల్పిన స్నేహక్లబ్ ఆధ్వర్యంలో ఈ స్టాల్ ఏర్పాటు చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. పుస్తకాలు జ్ఞానానికి నిలయాలు అని ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకపఠనం పై శ్రద్ధ వహించాలి అని కోరారు. బహుజన సాహిత్యాన్ని చదవడం ఒక అలవాటుగా తీసుకుని బహుజనులు అందరూ విద్యావంతులై తాము అభివృద్ధి చెందుతూ తన కుటుంబాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా చేస్తూ సమాజంలో సముచిత స్థానం పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ లోని బహుజన పుస్తకాలను పరిశీలించి వారికి నచ్చిన పుస్తకాలను తీసుకున్నారు. ఈ పుస్తక మహోత్సవం ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకు బహుజన పుస్తకాలను బహుజన సాహిత్యాన్ని పుస్తక ప్రియులకు అందిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమ్మి అప్పారావు, స్నేహ క్లబ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రజినీకాంత్, అంబేద్కర్ టివి డైరెక్టర్ గురజాల శ్రీనివాసరావు, మరో పార్స్ సభ్యులు యర్రా సత్యనారాయణ, బాపట్ల స్నేహ క్లబ్ డిప్యూటీ గవర్నర్ Dr.కాగిత.వరప్రసాద్,పొన్నూరు ఫార్మర్స్ డైరెక్టర్ T. ప్రతాపీకుమార్ ,N. కిరణ్కుమార్ P. అప్పాజీ తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# పింఛన్లపై మాట్లాడే నైతిక అర్హత తెలుగుదేశానికి లేదు

### టీడీపీ హయాంలో పెన్షన్ ఎప్పుడు వచ్చేదో తెలియని పరిస్థితి

### సీఎం జగన్ గారి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తున్నాం

### ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా పెంచిన పింఛన్ల పంపిణీ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అధికారంలో ఉన్న ఐదేళ్లలో అప్పులు చేసి తెచ్చిన రూ. లక్షల కోట్లను హారతి కర్పూరంలా ఖర్చు చేసిన తెలుగుదేశం నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపును నియోజకవర్గంలో 32వ డివిజన్ అయోధ్యనగర్, 33వ డివిజన్ సత్యనారాయణపురం, 1వ డివిజన్ గుణదలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పెన్షన్లపైనే చేయడం జరిగిందన్నారు. ఈ నూతన సంవత్సర కానుకగా వైఎస్ఆర్ పెన్షన్ కానుకను రూ. 2,250 నుంచి రూ. 2,500 కు పెంచి అందిస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో కేవలం 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్లను ఇచ్చిందని.. కానీ ఈ ప్రభుత్వంలో 62 లక్షల మందికి పైగా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం నెలకు రూ. 1,570 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఇది దాదాపు నాలుగు రెట్లు అధికమన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రెండున్నరేళ్లలో మొత్తం రూ. 45 వేల కోట్లు పెన్షన్లపై ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పెన్షన్ల అంశంపై మాట్లాడే నైతిక అర్హత తెలుగుదేశం నాయకులకు లేదని మల్లాది విష్ణు వ్యాఖ్యానించారు. ఎన్నికలు వస్తే తప్ప చంద్రబాబుకు వృద్ధులు గుర్తుకొచ్చేవారు కాదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లల్లో పెన్షన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా.. ఎన్నికలు మూడు నెలలు ఉన్నాయనగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు పెన్షన్లను పెంచుతూ ప్రకటన చేశారన్నారు. పైగా జన్మభూమి కమిటీలతో పింఛన్ల వ్యవస్థను పూర్తి అవినీతిమయంగా మార్చివేశారని దుయ్యబట్టారు. ఇన్ కం ట్యాక్స్ కట్టేవారికి, ఖరీదైన కార్లలో తిరిగే వారికి పింఛన్ ను మంజూరు చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే చెల్లిందన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ శాచ్యురేషన్ పద్ధతిలో పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో పింఛన్ల కోసం రోజుల తరబడి కార్యాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చేదని.. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత నేరుగా లబ్ధిదారుని ఇంటికే పింఛన్ వస్తోందన్నారు. సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుతం అందిస్తున్న 23,949 పెన్షన్లతో పాటుగా కొత్తగా మంజూరైన 972 పెన్షన్లను కలుపుకుని మొత్తం 24,921 మందికి ఈనెల నుంచి 2,500 రూపాయలు అందజేయబోతున్నట్లు మల్లాది విష్ణు గారు వివరించారు. దీని ద్వారా పింఛన్ దారులకు ప్రతినెలా రూ. 6 కోట్ల 42 లక్షల 14 వేల 500 లబ్ధి చేకూరనుందని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల వారిని సీఎం జగన్మోహన్ రెడ్డి గారు సమాన దృష్టితో చూస్తున్నారని మల్లాది విష్ణు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటుగా అగ్రవర్ణ పేద మహిళలకు కూడా ఈబీసీ నేస్తం ద్వారా రూ. 15 వేలు అందజేయబోతుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. జనవరి 9 న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకంపై ఇప్పటినుంచే సచివాలయ సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని మల్లాది విష్ణు అన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ కూడా పథకానికి దూరం కాకూడదన్నారు. అన్ని డివిజన్ లలోని అగ్రవర్ణ పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. అనంతరం 32వ డివిజన్ లో నూతనంగా మంజూరైన 25 పింఛన్లతో పాటు, 33వ డివిజన్ లో 32, 1వ డివిజన్ లో 54 నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, 1వ డివిజన్ కార్పొరేటర్ ఉద్దంటి సునీత, 36వ డివిజన్ కార్పొరేటర్ బాలిగోవింద్, 32వ డివిజన్ వైసీపీ ఇంఛార్జి గుండె సుందర్ పాల్, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ దే: చీరాల తెలుగుదేశం పార్టీ నాయకులు



చీరాల(ఒంగోలు) : భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదే నని, ప్రస్తుత వైసిపి పాలనకు ప్రజలు విసుగు చెందారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చింతా రామ కృష్ణా రావు (రాము), బీసీ సెల్ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు కౌతవరపు జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుద్దంటి చంద్రమౌ,బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుత్తి వీరప్రసాద్ తదితరులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాల యం లో నూతన సంవత్సర వేడుకలను, అత్యంత ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,మాట్లాడుతూ, వైసిపి అవినీతి అరాచక పాలనకు ప్రజలు విసుగు చెందారని, అక్రమంగా తెలుగుదేశం పార్టీ నాయకుల పై కేసులు పెట్టి, ఉద్దేశపూర్వకంగా అధికారంఉందని, ఇబ్బంది పెట్టడమే తప్ప, ప్రజల సంక్షేమం వారికి పట్టదు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినాక, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అవకాశం దక్కుతుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించి, కరోనా మహమ్మారి ఓ మైక్రాన్ వంటి వ్యాధులకు ప్రబలకుండా, తగిన చర్యలు తీసుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు భరోసా డబ్బులు సద్వినియోగం చేసుకోవాలి: ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల (ఒంగోలు) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదో విడత రైతు భరోసా డబ్బులను, రైతుల ఖాతాల్లో జమ చేశారని, ఆ నగదును రైతులు సద్వినియోగ పరుచుకోవాలని, ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి కోరారు. రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసిన కార్యక్రమాన్ని, ప్రత్యక్ష ప్రసారం ద్వారా, అధికారులు ,రైతులతో కలిసి, చైర్మన్ రమణారెడ్డి వీక్షించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్ బి కె అధికారిణి ఏమేమియా మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతన్న ఆనందంగా ఉండేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యం - ఆర్ బి కె చైర్మన్ రమణారెడ్డి

చీరాల (ఒంగోలు) : రైతన్న ఆనందంగా ఉండేలా, వ్యవసాయం లాభసాటిగా ఉండేలా చూడటమే, వైసీపీ అధినేత సీఎం.జగన్‌తోపాటు, ఎమ్మెల్యే బలరాం లక్ష్యమని, ఆర్.బి.కె చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం గవిని వారి పాలెం లో, రైతు భరోసా కేంద్రం వైయస్సార్ యంత్ర సేవ కేంద్రం ద్వారా, రూ.రెండు లక్షల 46 వేల విలువైన రోటా వేటర్లు, బ్లేడ్లు లను, రైతులకు, అధికారులతో కలిసి, ఆర్బీకె చైర్మన్ కావూరి రమణారెడ్డి అందజేశారు. ప్రభుత్వ సబ్సిడీ 68వేలు, ఒక లక్ష ఇరవై మూడు వేల ఋణ సదుపాయం, పి డి సి సి బ్యాంక్ కల్పించిందని, బ్యాంకు మేనేజర్ వాసుదేవ సింగ్ తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసు కోవాలని అధికారులు కోరారు. చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలపై అవగాహన కల్పించాలని, రైతులు తెలియజేసిన పలుసమస్యలను,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, యువనేత వెంకటేష్‌బాబుల ద్వారా, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, రైతులకు భరోసాకల్పించారు. జి ఎస్ ఆర్ సి హెచ్ సి గ్రూప్ కన్వీనర్ గవిని రామ స్వామి, వెంకటేశ్వర్లు, కో–కన్వీనర్ గవిని చిన్న సోమయ్య, ఏడిఏ ఎం.ప్రభాకర్‌రావు, ఏఓ సుమతి, బ్యాంకు మేనేజర్ టి ఎస్ వాసుదేవ సింగ్, ఫీల్డ్ ఆఫీసర్ శివారెడ్డి, రైతు సభ్యులు కర్నేటి వెంకటేశ్వర్లు, గవిని సుబ్బారావు,పేర్లపాండు, వి.ఏ.ఏ లు, రైతులు,పాల్గొన్నారు.







## మధిర నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

మధిర జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి : మున్సిపాలిటీ పరిధిలో టిడిపి నియోజవర్గ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా టిడిపి నాయకులు నిర్వహించారు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం మరియు మధిర అర్బన్ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం, అనంతరం పార్టీ కార్యాలయంలో – సీనియర్ నాయకులైన రావి కోటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన – స్వర్గీయ శ్రీ "నందమూరి తారకరామారావు" విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం పార్టీ శ్రేణుల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మధిర మండల అధ్యక్షులు మార్నిడి పుల్లారావు ,బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు వంగల రామకోటి మరియు నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రమేష్,చెరుకూరి కృష్ణారావు,మేడ వెంకటేశ్వరరావు,గురువులు గారు,పాశం రామనాథం,కోనేరు రాణి,వరమ్మ తదితరులు,తెలుగు యువత నాయకులు యలమంచి శివ చౌదరి,అనుమోలు సతీష్,రవి,బాజి మరియు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు...


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



జన్నారం రూరల్, జనవరి 01, ప్రజాపాలన:మండలంలోని పొన్కల్ గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇదే గ్రామానికి చెందిన మురిమడుగుల నాగేష్ (23) అనే యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఇదే మండలం వెంకటాపూర్ కు చెందిన మృతుడు నాగేష్ కుటుంబం గత ఐదు సంవత్సరాలు గా జన్నారం (పొన్కల్) లో ఉంటున్నారు. కూలిపని చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇదీలా ఉండగా నూతన సంవత్సర సందర్భంగా శుక్రవారం రాత్రి నాగేష్ తో పాటు అయిన స్నేహితుడు గుడ్ల శ్రావణి కుమార్ లు లింగయ్య పల్లి గ్రామంలోని వారి స్నేహితుని ఇంటి వెల్లి మ్హెటర్ సైకిల్ పై తిరిగి వస్తుండగా శివారు పోన్కలోని వైశ్యభవనం వద్ద మ్హెటర్ సైకిల్ అదుపుతప్పి పడిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వేంటనే స్థానికులు 108 కు సమాచామిచ్చి మండలంలోని ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ నాగేష్ మృతి చెందరని పేర్కొన్నారు. మ్హెటర్ సైకిల్ పై వెనుక కూర్చున్న శ్రావణ్ కుమార్ కు చికిత్స జరిపిన అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రి కు తరలించారు. మృతుడు మురిమడుగుల నాగేష్ కు గత డిసెంబర్ 10న ఉట్నూరు చెందిన వరలక్ష్మి వివాహమైంది. వివాహమైన 21రోజులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇరు కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నాయి., నాగేష్ తండ్రి రాజన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మదుసుదన్ రావు పేర్కొన్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ వల్ల కరోనా వ్యాప్తి చెందదా..?

### ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు




బెల్లంపల్లి: జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: నూతన సంవత్సరం సందర్భంగా స్థానిక నెంబర్ టు గ్రౌండ్లో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ ఫెస్టివల్ వల్ల జనాలు గుమి కూడడం వల్ల కరోనా వ్యాధి వ్యాప్తి చెందదా అని పలువురు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కరోనా, ఒమిక్రాన్, వంటి జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే ఎవరి ఇంట్లో వారే ఉండి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, బయటకు వచ్చి యువకులు గుంపులు గుంపులుగా తిరుగుతూ, ఉంటే పోలీసులు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వైరస్ వ్యాప్తి దృష్యా డిసెంబర్ 29, 30, 31, లలో నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్ మేళాను నిర్వాహకులు రద్దు చేసుకున్నారు. కానీ అదే మేళాను జనవరి 3,4,5 వ తేదీన ఫెస్టివల్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని కట్టడి చేయాలన్న ఆలోచనతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు విధించితే పట్టణంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వాహకులు నిబంధనలు విస్మరించి సన్నహాలు చేస్తున్నారని దీనిపై అదికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఏది ఏమైనా రద్దయిన ఫుడ్ ఫెస్టివల్ తిరిగి ప్రారంభం అవుతుంటే నిక్కచ్చిగా ఉన్న పోలీసులు సైతం స్థానిక అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు ఏమి చేయలేక పోయారని అపవాదు సైతం వినిపిస్తుంది.

రానున్న రోజుల్లో ప్రశాంతంగా ఉన్న బెల్లంపల్లి పట్టణంలో కరోణ వ్యాధి వ్యాప్తి చెందుతే దానికి స్థానిక పోలీసు, మున్సిపల్, రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాలని స్థానికులు అంటున్నారు. ఏది ఏమైనా ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందా ఆగిపోతుందా అనేది వేచి చూడాల్సిందే.

## జన సందోహంతో జీళ్ళచేరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం..



పాలేరు జనవరి 1 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా కూసుమంచి జీళ్ళచేరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో రద్దీగా మారింది నూతన సంవత్సరం జనవరి 1 సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని సంవత్సరంతో సుఖ సంతోషాలతో ఉండాలని పలువురు భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు గతంలో ఈనాడు లేని విధముగా ఈ దేవాలయానికి ఈరోజు ఇంత మంది భక్తులు సందర్శించుకోవడం చాలా శుభ పరిణామమని ....సుమారు గా 4 నుండి 5 వెయ్యిల భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాదాయ కమిటీ చైర్మన్ బొడ్డు నరేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొడ్డు నరేందర్, అర్చకులు అప్పల చార్యులు, పాలక మండలి సభ్యులు రామ చారి, జూనియర్ అసిస్టెంట్ రామదాసు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు: ఎంపిడిఓ ఎం.సత్తయ్య





వికారాబాద్ బ్యూరో 01 జనవరి ప్రజాపాలన : ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపామని వికారాబాద్ ఎంపిడిఓ ఎం.సత్తయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఎమ్మెల్యే కు ఉభయకుశలోపరి తెలుపుతూ మండల అభివృద్ధికి సహకారం నిర్విరామంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలోని తీవ్ర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల రెవిన్యూ అధికారి బోయిని క్రిష్ణయ్య ముదిరాజ్, ఎంపిఓ నాగరాజు, అమర్ నాథ్ లు ఉన్నారు.

## మాల మహానాడు సంఘాన్ని బలోపేతం చేయాలి: జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్



బెల్లంపల్లి: జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణ తెలంగాణ మాల మహానాడు సంఘాన్ని బలోపేతం చేయాలని మంచిర్యాల జిల్లా సంఘం అధ్యక్షులు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి కుసుమ మధుసూదన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఆసాది మధు లు అన్నారు.శనివారం బెల్లంపల్లి పట్టణం లోని తిలక్ స్టేడియంలో పట్టణ అధ్యక్షులు బందెల మురళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశా నికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. బెల్లంపల్లి పట్టణ మాల సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా మంచిర్యాల జిల్లా కార్యదర్శిగా ఎరుకల నర్సింగ్ ను, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులుగా కాపురపు కిరణ్ లను, పట్టణ కార్యదర్శిగా రామిల్ల ప్రదీప్ ను, ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియమించినామని శనివారం నాడు వారికి నియామక పత్రాలు అందజేసినామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎరుకల నర్సింగ్, కాపురపు కిరణ్, రామిల్ల ప్రదీప్ లు మాట్లాడుతూ మాల సంఘం బలోపేతం కోసం మమ్మల్ని గుర్తించి ఎంపిక చేసి బాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారు ఆశించిన విధంగా సంఘం బలోపేతానికి అహర్నిశలు కష్ట పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాసరి ప్రతాప్, బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి వేముల గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నం చక్రధర్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా.సంజయ్, జెడ్పీ చైర్పర్సన్ దావా వసంత

జగిత్యాల, డిసెంబర్ 26 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం జరిగిన అయ్యప్ప మండల పూజ, అయ్యప్ప జాతర కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్పర్సన్ దావా వసంత, మునిసిపల్ చైర్ పర్సన్ భోగ. శ్రావణి, నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు వోల్లెం మల్లేశం, గోపు రాజేష్, సుమన్ రావు, అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్ పర్సన్



జగిత్యాల, జనవరి 01 ( ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ క్యాలెండర్ లను పట్టణంలోని ఐల్నేని హాస్పిటల్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్ ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుక్క నవీన్, తపస్ సంఘ నాయకులు వొడ్నాల రాజశేఖర్, అయిల్నేని నరేందర్ రావు, డా.సుమన్ రావు, వినీల, సంఘ నాయకులు బొనగిరి దేవయ్య, బోయిన్ పల్లి ప్రసాద్ రావు, పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఇబ్రహీంపట్నం జనవరి 01(ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని ప్రతి గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు చాలా ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని వర్ష కొండ గ్రామంలో అక్షర భారత్ స్కూల్ లో చిన్నపిల్లలు స్కూల్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల తల్లిదండ్రులు మరియు కరస్పాండెంట్ దగ్గర అశోక్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బహుజనులను ఏకం చేయాలి



ఇబ్రహీంపట్నం జనవరి 1ప్రజాపాలన ప్రతినిధి :శనివారం రోజు 01.01.2022 న బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం అసెంబ్లీ, మంచాల మండల పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ ఇంచార్జ్ పల్లాటి రాములు ,విశిష్ట అతిథిగాలుగా అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బోళ్ల గణేష్ ముదిరాజ్ హాజరైయ్యారు.ఈ సమావేశంలో పార్టీ నిర్మాణం గురించి, పని రిపోర్ట్ గురించి చర్చించి మంచాల మండల మహిళా కన్వీనర్ గా గడ్డం వసంత రాజు ని, సెక్టార్ కార్యదర్శి గా పల్లాటి జంగయ్య ని నియమించడం జరిగింది. జనవరి 5వ తేదీ వరకు సెక్టార్, బూత్ కమిటీ లు వేసి అసెంబ్లీ ఈసీ మీటింగ్ కి హాజరవ్వాలని పిలుపునిచ్చాము.ఈ కార్యక్రమంలో.. మంచాల మండల కన్వీనర్ లు సింగారం సుధాకర్, మహ్మద్ రఫిక్ భాయ్, నల్ల శివ కుమార్, సెక్టార్ కమిటీ సభ్యులు, గడ్డం మల్లయ్య, ఏర్పుల అశోక్, గడ్డం రాజు, దశరథ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్ని జరుపుకున్న బెల్లంపల్లి జర్నలిస్టులు



బెల్లంపల్లి: జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి:నూతన సంవత్సర ఆహ్వాన వేడుకల్ని బెల్లంపల్లి బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్క్లబ్లో శనివారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తణుకు కృష్ణ, బద్రి వెంకటేశ్,లు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ను, బెల్లంపల్లి రూరల్ సిఐ కే, జగదీష్ ను, బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ రాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## కొన్ని గుర్తులు

బూస పెద్దలింగం, చిన్న లింగం తమ ఇంటిపేరును సాంబారి పెద్దలింగం, చిన్నలింగం అని మార్చుకున్నారు. వీళ్ళ నాన్న బూస నరసింహులు, బూస పోసాని పాత మోడల్ మగ్గం నేస్తుండేవాడు. గుడిసెలో జీవనం. పెద్ద లింగం బీవండి బట్టల మిల్లు కార్మికుడిగా 40 సంవత్సరాలు పనిచేసి తిరిగి ఈ మధ్య జగిత్యాలకు వచ్చి స్థిరపడ్డాడు. చిన్న లింగం సైకిల్‌పై పిల్లలకు బనీన్లు, టవళ్ళు అమ్ముతూ గడిపి ఈ మధ్య తోపుడుబండితో వ్యాపారం. గుండేటి రాజలింగం, ఆర్ గంగాధర్ (డియం), రమేష్, లక్ష్మణాచారి పోంచంపాడు ప్రాజెక్టు మెయిన్ కెనాల్, ధరూర్ క్యాంపు రావడంవల్ల కలిగిన ఉద్యోగ అవకాశాల్లో అగ్రికల్చరల్ సబ్ అసిస్టెంట్‌గా పనిచేసి రిటైరయ్యారు.

భీమనాతి ప్రభాకర్ ఆర్టీసీలో సూపరిండెంట్‌గా రిటైరయ్యాడు. కొక్కుల మారుతి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఎకౌంట్స్ ఆఫీసర్‌గా రిటైరయ్యాడు. వి. రమాకాంతం మంచిర్యాల గంగారెడ్డి దగ్గర చాలాకాలం మేనేజర్‌గా పనిచేసి ప్రస్తుతం స్వంత హోల్‌సేల్ మెడికల్ షాపుతో జగిత్యాలలో స్థిరపడ్డాడు. లక్ష్మీకాంతం టీచర్‌గా పనిచేసి కీర్తిశేషుడయ్యాడు. ఇబ్రహీం 12వ తరగతి ఫెయిల్ అయి పాన్‌టేలా నడిపి కీర్తిశేషుడయ్యాడు. నడిమెట్ల గోవర్ధన్ జైలు సూపరిండెంట్‌గా రిటైరయ్యారు. వనమాల సహదేవ్ కోళ్ళఫారాలు నడిపి నడిపి కోళ్ళ మందులు, ఎరువులు, కోడిపిల్లల సప్లయ్ షాపు నడుపుతున్నాడు. అలిశెట్టి రాజమురళి ఎలక్ట్రిసిటీలో పనిచేసి రిటైరయ్యాడు. అలిశెట్టి గోపాల కిషన్, హరిహరివాడ రాజన్న మార్క్‌ఫెడ్‌లో పనిచేసి రిటైరయ్యారు. వీరంతా క్లాస్‌మేట్‌లు అయినా, కాకున్నా బాల్య స్నేహితులు. ఆడపిల్లలకు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు కావడం, 11-12 ఏళ్ళ వయస్సు రాగానే మగపిల్లలతో స్నేహాలు మాన్పించడం వంటి వాటి ద్వారా చిన్న నాటి ఆడపిల్లల స్నేహాలు దూరమైపోయాయి. అప్పుడప్పుడు ఫంక్షన్లలో కలుసుకున్నప్పుడే పలకరింపులు.

రాజనర్సు నేను ఆరో తరగతి చదువుతున్నపుడు వినాయక చవితి పండుగ ముందు వాళ్ల అమ్మ ప్రసవించింది. ఇరవై ఒకటోరోజున పురుడు (నామ కరణం) పండుగ. చుట్టాలు బాగనే వచ్చారు. బాలెంత ఇంట్లో తొక్కిడి. వారం రోజుల్లో ధనుర్వాతంతో తల్లి చనిపోయింది. పుట్టిన పిల్లవాడు వారం తిరగకముందే చనిపోయాడు. అప్పటినుండి రాజనర్సు వదినతోపాటు అందరికి వంటచేసి బడికి పోవాలి. రాజనర్సు తమ్ముడు ఆనందం మా తమ్ముడు గోపాల్ ఒక్క తోటివాల్లు. రాజనర్సు చిన్నన్న బట్టలు నేయడానికి వెల్లేవాడు.. రాజనర్సు వంట చేస్తూకూడా మా ఆటలకు అందివచ్చేవాడు. మా తాత కోసం సిలివేరు భూమయ్య వస్తుండేవాడు. ఆయన నూలుకు రంగులు అద్దేవాడు. సిలివేరు భూమయ్య కొడుకు సి. నారాయణ కాలేజీలో సూపరింటెండెంట్‌గా రిటైరయ్యాడు, చాలాకాలం ఎన్జీవోల సంఘం అధ్యక్షులుగా పని చేశాడు. తహసిల్ చౌరస్తాలో ఎన్జీవో సంఘ భవనం, పెన్షనర్ల సంఘ భవనం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ భవన నిర్మాణంలో సి. నారాయణ ప్రధానపాత్ర పోషించారు. వారి కొడుకు సి. గంగాధర్ నాకు ఒక సంవత్సరం జూనియర్. సి.గంగాధర్ హైస్కూల్ హెడ్మాస్టర్‌గా రిటైరయ్యాడు. మిట్టపెల్లి గంగాధర్, మ్యాన గంగాధర్, నలువాల హనుమాండ్లు, వనమాల సత్యనారాయణ, దేవరశెట్టి జనార్ధన్ తదితదులు సి.గంగాధర్‌కు బ్యాచ్‌మేట్‌లు. నాకు జూనియర్ స్నేహితులు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మహిళలకు కుట్టుమిషన్లు మంజూరు

వెల్గటూర్, డిసెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామంలోఎస్.సి కార్పోరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసి మహిళలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి మంజూరు చేశారు. ఎస్.సి కార్పొరేషన్ జిల్లా అధికారి ఈ.డి లక్ష్మీ నారాయణ చరవాణీ లో మాట్లాడి గుల్లకోట గ్రామంలో 40 మహిళలకు కుట్టు మిషన్, మరియు జ్యూట్ బ్యాగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్యక్షులు, సింహాచలం జగన్, నాయకులు చుంచు మల్లేశం, కూనమల్ల లింగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి మహిళలు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సేవ యే మా లక్ష్యం సేవ యే మా మార్గం

### మదిర సేవా సమితి ఆధ్వర్యంలో మిర్యాల అనసూర్య జ్ఞాపకార్థం అన్నదానం



మధిర జనవరి 01ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలోమధిర సేవా సమితి ఆధ్వర్యంలో "మహోన్నతం అన్నదానం కార్యక్రమం" నిర్వహణ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర పట్టణంలో స్థానిక మెయిన్ రోడ్డు లో శ్రీ సిద్ధి వినాయక స్వామి దేవాలయం ఆవరణ నందు కీర్తిశేషులు "శ్రీమతి మిరియాల అనసూర్యమ్మ" "జ్ఞాపకార్థం" సందర్భంగా వారి కుమారుడు కాశీ విశ్వేశ్వర రావు, మనవలు మిరియాల కార్తీక్, దినేష్ గార్ల ఆర్థిక సహకారంతో అత్యంత పేదలకు వృద్ధులు, అనాధలకు స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహ రెడ్డి "అన్నదాన" కార్యక్రమంను ప్రారంభించారుఈ సందర్భంగా వక్తలు పెద్దలు శ్రీ ఇరుకుళ్ల లక్ష్మీ నరసింహారావు, ఇరుకుళ్ల రాధాకృష్ణ మూర్తి, దాచేపల్లి ముత్యాలు గార్లు మాట్లాడుతూ అనాధలకు వృద్ధులకు అన్నదానం నిర్వహించడం తృప్తిగా ఉన్నదని, అన్నానికి అధిదేవత "అన్నపూర్ణేశ్వరి" అన్నాన్ని పవిత్రంగా పూజనీయంగా భావిస్తూ స్వీకరిస్తే ఆ తల్లిని ఆరాధించినట్లేనని, యజ్ఞాగ్ని లో అర్పితమైన ఆహారం ఏ విధంగా పరమాత్మకు చేరుతుందో అదేవిధంగా జఠరాగ్నికి అర్పితమైన ఆహారం శక్తి రూపంలో మన ఆత్మకు చేరుతుందని శ్రీ కృష్ణ పరమాత్మ ఉద్బోధించాడని తెలిపారుఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కోమటిడి శ్రీనివాసరావు,మిరియాల కాశీ విశ్వేశ్వర రావు, మాట్లాడుతూ అన్నదానం ప్రసన్నతో , ప్రశాంతతో సాత్వికాహార సేవనం సత్వ శుద్ధి, చిత్తశుద్ధి, జ్ఞానం, పారలౌకిక చింతనం, జిజ్ఞాస, మోక్ష శక్తి, కలుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో చారుగుండ్ల లక్ష్మీనరసింహమూర్తి, యర్రా లక్ష్మణ్ , పబ్బతి రమేష్, నంబూరి రాము, కంభంపాటి సర్వేశ్వరరావు, కోమటి సుధాకర్, షేక్ జహంగీర్, దాచేపల్లి రాము, దోసపాటి వెంకట నాగ సోమేశ్వరరావు, ఇరుకుళ్ల సురేష్, చలవాది శ్రీనివాసరావు సిమెంట్ వ్యాపారి పాల్గొన్నారు.



## వర్తక సంఘంవెంకటేశ్వర దేవాలయంలో అన్నదానం




మధిర జనవరి 1ప్రజా పాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో వర్తక సంగం లో వెలిసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం లాగానే అన్నదాన కార్యక్రమం దాతల సహకారంతో తోఅన్ని దానాల కన్నా అన్నదానం మిన్నమధిర పట్టణంలో వేంచేసియున్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి శనివారం అన్న గోవిందం కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు నాళ్ల వెంకటరామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు నాళ్ల శ్రీనివాసరావు, లక్ష్మి దంపతులు ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా మాట్లాడుతూ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం జరిగింది నూతన సంవత్సర భాగంగా భక్తులు వేలాదిగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని తెలిపారుఅన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రతివారం జరిగే అన్న ప్రసన్న వితన చేసేవారు దేవాలయ కమిటీ వారిని కలవగలరు అనంతరంస్వామి తీర్థ ప్రసాదములు తీసుకొని కృపకు పాత్రులయ్యారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామి సతీష్, దొడ్డ వెంకట రామ కృష్ణా రావు మరియు దేవాలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారులి

# ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్ బ్యూరో 01 జనవరి ప్రజాపాలన : 2022 నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతూ తలపెట్టిన ప్రతిపని విజయవంతం కావాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామిని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త ఏడాదిలో కరోనా వంటి వైరస్ లు తొలగిపోవాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించానన్నారు. వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీనవోలు గ్రామ యూత్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు




ఎర్రుపాలెం జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని మీనవోలు గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా డా.కోట రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ కోటా రాంబాబు ని ఘనంగా సన్మానించి న గ్రామ యూత్ కమిటీ. మీనవోలు గ్రామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ కూడా నూతన సంవత్సరం సందర్భంగా ఎల్లప్పుడూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వుండాలని, ప్రతి ఒక్కరి కుటుంబాలలో నూతన వెలుగులు నిండాలని గ్రామంలో యువత ఇంకా అన్ని రంగాలలో రాణించాలని కోరారు చదువుకునే వారికి అందరం కూడా తోడ్పాటు అందించి వారు ఉన్నత స్థానానికి వెళ్ళే విధంగా చేయూత ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పడాలి అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకు ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఉన్నతమైన స్థాయి లో వుండి ఎంతో మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ, కరోనా కష్టకాలం లో నియోజకవర్గం మొత్తం తిరిగి అన్ని ఇసోలేషన్ సెంటర్ ల నందు వున్న కరోనా బాధితులకు మనోధైర్యాన్ని కల్పించి, మరెన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నందుకు గాను డా.కోట రాంబాబు ని గ్రామ యూత్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమలయ్య, మహేష్, నాగరాజు, రమేష్, ఎర్రబ్బాయి, బిక్షాలు, భాగ్యరాజు, దేవనందం, శ్రీను, చిన్నోడు, పాస్టర్ లు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అపశృతి తో మొదలైన కొత్త సంవత్సరం



బెల్లంపల్లి: జనవరి 1 ప్రజా పాలన ప్రతినిధి: పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు తయారైన యువకుల్లో ఒకరు ప్రమాదవశాత్తు మరణించడం నూతన సంవత్సరానికి అపశృతి గా మారింది. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పెర్క పల్లి గ్రామానికి చెందిన సింగతీ సాయి కుమార్, దేరాకుమారులు శుక్రవారం సాయంత్రం ప్రక్క గ్రామమైన మాల గురిజాలకు మోటార్ సైకిల్ పై వెలుతుండగ ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ అదుపుతప్పి ప్రక్కనే ఉన్న చెట్టును గుద్దు కోవడంతో సింగతీ సాయి కుమార్ మరణించగా, దేరా కుమార్ మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని స్థానిక సర్పంచ్ తెలిపారు, విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సంఘటనతో బెల్లంపల్లి మండలంలోని మృతిని స్నేహితులు, బంధువులు, తీవ్ర విషాదం లో ఉండి నూతన సంవత్సర వేడుకలు జరుపుకో లేకపోయారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ నవీన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అన్నదానం




మధిర జనవరి 01 ప్రజా పాలన ప్రతినిధి : మధిరలో ప్రముఖ వైద్య నిపుణులు ఐ కేర్ హాస్పిటల్స్ డాక్టర్ నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా. ఆర్కే ఫౌండేషన్ అనాధాశ్రమంలో. కేక్ కట్ చేసి పండ్లు ఫలహారం భోజనం అందించడం జరిగింది డాక్టర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పేదలకు అన్నదానం చేయడం వల్ల మాకు కుటుంబాన్ని అన్నదానం చేయడం వల్ల మాకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని. తెలిపారు ఇలాంటి కార్యక్రమం తీసుకోవటంవల్ల ఆర్ ఫౌండేషన్ రామకృష్ణ అభినందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. నవీన్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనరు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి షేక్ బాజీ మధిర రెస్క్యూ టీం చైర్మన్ దోర్నాల రామకృష్ణ ఐక్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర కోర్టు లో నూతన సంవత్సర సంవత్సర వేడుకలు



మధిర జనవరి1 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతన సంవత్సర వేడుకలలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీ డీ ధీరజ్ కుమార్ కేకు కత్తిరించి నూతన సంవత్సరానికి ఘనంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో న్యాయవాదులు పాత్ర అత్యున్నతమైనది అని , న్యాయవాదులు నిబద్ధతతో పని చేసినప్పుడు సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. న్యాయవాదులు సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాల పట్ల ప్రేక్షకపాత్ర వహించక వాటిని ఎదుర్కొని మంచి పౌర సమాజం ఏర్పడటానికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భైరవభట్ల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు ,వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, ప్రభాకర్, జగన్ మోహన్ రావు, జనార్దన్ రావు,గోపాల్, కట్ట పూర్ణచంద్రరావు, పల్లి సుబ్రహ్మణ్యం, కావూరి రమేష్, పళ్ళ పోతుల కృష్ణారావు, పుల్లారావు, సతీష్,. రమేష్, జ్ఞానేశ్, .శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డిని కలిసిన తెరాస రాష్ట్ర నాయకులు



ఇబ్రహీంపట్నం జనవరి 1ప్రజాపాలన ప్రతినిధి :నూతన సంవత్సరం సందర్భంగా శనివారం రోజు తెరాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ తెరాస యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు,కోశాధికారి పాతురి రాజేష్,కంబాలపల్లి భారత్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విజయ్ రజక్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 6వ వార్డు అధ్యక్షులు కరుణాకర్,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొండ్రు మహేష్,మార సురేష్,ఆదిబట్ల మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ ఎరుకల ప్రసాద్ గౌడ్, తెల్జురి బాలక్రిష్ణ.

## వికారాబాద్ జిల్లా ఎస్పీకి శుభాకాంక్షలు

### హైకోర్టు అడ్వకేట్ రవికుమార్




వికారాబాద్ బ్యూరో 01 డిసెంబర్ ప్రజాపాలన : నూతన సంవత్సరం పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని హైకోర్ట్ అడ్వకేట్ రవి కుమార్ శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మంత్రి చేతుల మీదిగా అంబేడ్కర్ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కోరుట్ల, జనవరి 01 (ప్రజాపాలన ప్రతినిధి): మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామంలో అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు కోరుట్ల నియోజక వర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేతుల మీదగా అంబెడ్కర్ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నెరేళ్ల శ్రీధర్, అంబెడ్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మీ సంతోషానికి వారి అభిప్రాయం అవసరం లేదు : సమంత



ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో సమంత ట్రెండ్ అవుతూనే ఉంది. ఆమె ఫొటోలు.. వీడియోలు.. ఆమె పాటలు.. ఐటెం సాంగ్.. వ్యాఖ్యలు ఇలా ఏదో ఒక విషయం తో ట్రెండ్డింగ్ లో ఉంటుంది. విడాకుల ప్రకటన తర్వాత సమంత సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అయినట్లుగా అందరు అనుకుంటున్నారు.. నిజంగానే ఆమె మునుపటి తో పోల్చితే ఎక్కువగా ఫొటోలు మరియు ఇతర విషయాలను షేర్ చేస్తుంది. ఫొటోలు షేర్ చేస్తే పెద్దగా చర్చ ఉండేది కాదు. కాని అప్పుడప్పుడు ఈమె చేస్తున్న పోస్ట్ లు కొందరిలో ఆలోచన కలిగిస్తున్నాయి. ఆమె షేర్ చేస్తున్న సూక్తులు.. ఇతర విషయాలు అన్ని కూడా సమంత అభిమానులతో పాటు ఇతర వర్గాల వారిని కూడా ఆకర్షిస్తున్నాయి.జీవిత పాఠాలను చెబుతూనే.. ఎదుటి వారి నుండి ఏ విషయాలను తీసుకోవాలి.. వేటిని వదిలేయాలి అనే పోస్ట్ లను ఈమధ్య ఎక్కువగా ఈమె షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా మరోసారి సమంత ఒక ఆసక్తికర పోస్ట్ ను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇతరులు ఏమనుకుంటున్నారు.. ఇతరుల ఆలోచన ఏంటీ.. ఇతరుల యొక్క నిర్ణయాలు ఏంటీ అనేవి జైలు ఊచలాంటివి. వాటి నుండి విముక్తి పొందాలంటే వాటి గురించి ఆలోచించడం మానేయాలంటూ సమంత సూచించింది.ఇతరుల అభిప్రాయంతో సంబంధం లేకుండా మీ సంతోషం కోసం మీ నిర్ణయాలను తీసుకోవాలి అన్నట్లుగా సమంత సూచించింది. ప్రతి ఒక్కరు కూడా ఇతరుల గురించి ఆలోచించడం ద్వారా సంతోషం అనేది కోల్పోతున్నారు అన్నట్లుగా సామ్ చెప్పుకొచ్చింది. సామ్ ఏ ఉద్దేశ్యంతో చెప్పిందో కాని కొందరు మాత్రం అక్షర సత్యం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. మరి కొందరు మాత్రం ఎప్పటిలాగే బ్యాడ్ కామెంట్స్ చేస్తూ ఆమెను కాస్త ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారు. సమంత ఇటీవల చేసిన పుష్ప ఐటెం సాంగ్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆమె నుండి మరిన్ని ఐటెం సాంగ్స్ వస్తాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఇదే సమయంలో ఆమె హీరోయిన్ గా రెండు సినిమాల్లో నటిస్తుంది. శాకుంతలం సినిమా ఇప్పటికే పూర్తి అవ్వగా తమిళంలో నయనతార తో కలిసి నటించిన సినిమా కూడా పూర్తి అయ్యింది. ఇక బాలీవుడ్ లో కూడా తాప్సి బ్యానర్ లో సమంత నటించేందుకు సిద్దం అయ్యింది. అది మాత్రమే కాకుండా హిందీలో మరిన్ని ప్రాజెక్ట్ లను సమంత చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. సమంత ప్రస్తుతం ఒంటరి జీవితాన్ని ఆస్వాదిస్తుంది. ఒక వైపు లైఫ్ ను ఎంజాయ్ చేస్తూనే మరో వైపు కెరీర్ లో బిజీ అవుతోంది. సమంత తెలుగు లో మరిన్ని సినిమా లు చేసే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్మకంతో ఉన్నారు.

## శ్యామ్ సింగరాయ్ ఫస్ట్ వీక్ కలెక్షన్స్ రిపోర్ట్..!

న్యాచురల్ స్టార్ నాని హీరోగా, రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో వచ్చిన సినిమా "శ్యామ్ సింగరాయ్". నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెంబర్ వన్‌గా వెంకట్ బోయనపల్లి నిర్మించిన ఈ సినిమాలో సాయి పల్లవి, కృతి శెట్టి, మడోన్నా సెబాస్టియన్‌లు హీరోయిన్లుగా నటించారు. డిసెంబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా హిట్ టాక్‌ని సొంతం చేసుకుని మంచి కలెక్షన్లను రాబడుతుంది.అయితే ఈ సినిమా ఫస్ట్ వీక్ కలెక్షన్లను చూసుకుంటే ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం వారం రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ. 20.80 కోట్లు వసూల్ చేసినట్టు తెలుస్తుంది. ఏపీ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాల్లో కలిపి రూ. 14.92 కోట్లు(రూ. 25.28 కోట్ల (గ్రాస్), కర్ణాటక మరియు రెస్ట్ ఆఫ్ ఇండియా కలిపి రూ. 2.50 కోట్లు, ఓవర్సీస్ రూ. 3.38 కోట్లు రాబట్టింది. అయితే మరో వారం రోజుల్లో ఈ మూవీ బ్రేక్ ఈవెన్‌ని దాటుతుందని మేకర్స్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## 18 ఏళ్లుగా ఈ కథ ప్రభాస్ కోసం వెయిట్ చేసిందంతే!



ప్రభాస్ – పూజ హెగ్డే కాంబినేషన్లో 'రాధే శ్యామ్' రూపొందింది. భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమాకి రాధాకృష్ణ కుమార్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన విడుదల చేయనున్నారు. దాంతో ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. తాజా ఇంటర్వ్యూలో రాధాకృష్ణ కుమార్ మాట్లాడుతూ .. "ప్రభాస్ సినిమా కనుక సహజంగానే అభిమానుల్లో అంచనాలు ఉంటాయి. అలా అని చెప్పేసి నాకు టెన్షనేమీ లేదు. ఈ సినిమాను వాళ్ల ముందుకు ఎప్పుడు తీసుకువెళతానా అనే ఒక ఎగ్జైట్ మెంట్ ఉంది.ఈ సినిమాలో రాయల్ ఫ్యామిలీస్ కి జాతకాలు చెప్పే పాత్రలో హీరో కనిపిస్తాడు. ఈ కథ ద్వారా ఒక ఫిలాసఫీ చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. తప్పకుండా ఇది ఆడియన్స్ కి రీచ్ అవుతుందనే నమ్మకం ఉంది. కథా పరంగా .. పాత్రల పరంగా .. విజువల్స్ పరంగా .. సౌండ్ పరంగా ఆడియన్స్ కొత్త ఎక్స్ పీరియన్స్ చేయబోతున్నారు. కథ మొదటి నుంచి చివరి వరకూ విన్న తరువాతనే ప్రభాస్ ఓకే చేశారు. అలాంటి ఈ కథకి 18 ఏళ్ల చరిత్ర ఉంది. మొదటిసారి ఈ పాయింట్ ని నేను మొదటిసారిగా మా గురువుగారు చంద్రశేఖర్ యేలేటి గారి దగ్గర విన్నాను.ఆయన దగ్గర నుంచి ఆ పాయింట్ తీసుకుని పెద్ద పెద్ద రైటర్లను పిలిపించి అది చేశాం .. ఇది చేశాం .. ఎక్కడా వర్కౌట్ కాలేదు. ఎలా చెప్పి ఈ కథను ముగించాలనేది మాత్రం సవాలుగా మారింది. అప్పుడు చంద్రశేఖర్ ఏలేటి గారు ఇది ఇక వర్కౌట్ అయ్యేలా లేదు .. ఇది ఎవరికి రాసిపెట్టుందో అని పక్కన పెట్టేశారు. ఆ తరువాత మళ్లీ ఆ పాయింట్ ను తీసుకుని నేను కొన్ని మార్పులు చేశాను. అప్పుడు ఆయన ఇది ప్రభాస్ కి రాసి పెట్టుందేమో అని అన్నారు. నాకు ప్రభాస్ అంటే చాలా ఇష్టం. ఒక కామన్ ఆడియన్ గా ఆయనను తెరపై నేను ఎలా చూడాలని అనుకుంటున్నానో అలాగే చూపించాను. ఇది క్లాస్ గా కనిపించే మాస్ మూవీ .. మాస్ ఆడియన్స్ కి తేలికగా అర్ధమయ్యే మూవీ. 'సాహో' సినిమా ముగింపు దశలో ఉండగా ఈ సినిమా పనులను మొదలుపెట్టాము. ఆ తరువాత కరోనా కారణంగా ఆలస్యమవుతూ వచ్చింది. ఇటలీలో ఉన్నప్పుడు మా అందరికీ కోవిడ్ వచ్చింది. మేము తిరిగి వచ్చేవరకూ ఇంట్లో వాళ్లకి కూడా చెప్పలేదు .. కంగారు పడతారని. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్స్ ఖాళీగా ఉండటమనేది ఎప్పుడు ఊహించను కూడా లేదు. ఈ పరిస్థితుల్లో ఇంటికి వెళ్లగలుగుతామా లేదా? అని కూడా అనుకునేవాళ్లం. అలా ఈ సినిమా కోసం ఒక టఫ్ జర్నీ చేశాము" అని చెప్పుకొచ్చాడు.

## శ్రద్ధ కాదు దాస్ రౌడీ



శ్రద్ధా దాస్ కాదు దాస్ రౌడీ అనాలేమో ఈ ఫోటో చూసిన తర్వాత. అవును శ్రద్ధా దాస్ గెటప్ అలాగే ఉంది. ఓ రెస్టారెంట్ లో ఈ బ్యూటీ కెమెరాకి అలాంటి ఫోజులే ఇచ్చింది. బాటమ్ లో వైట్ కలర్ షర్ట్ ధరించి...ఫుల్ బ్యాండ్స్ ని సగం వరకూ మడతపెట్టింది. బాటమ్లో రెడ్ కలర్ ఫ్యాంట్ ధరించి..చేతికి హ్యాండ్ బ్యాగ్ తగిలించింది. కళ్లకు బ్లాక్ గ్లాసెస్ ధరించి యారోగెంట్ లుక్ ఇస్తూ కెమారాకి ఫోజులిచ్చింది. ఈ ఫోటోలో శ్రద్ధా ముఖంలో సీరియస్ హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో ఇన్ స్టాలో వైరల్ గా మారింది.ఈ ఫోటో గోవా లో తీసింది. ప్రస్తుతం సెలబ్రిటీలంతా న్యూ ఇయర్ వేడుకల్లో బిజీ అయిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా శ్రద్ధా దాస్ సెలబ్రేషన్స్ ని గోవాలా ప్లాన్ చేసింది. అందుకే ఇలా ఓ వెల్ నెస్ ఇన్ కేఫ్ లో ఇలా ఖాళీ సమయంలో ఫోజులిచ్చింది. గోవా డైరీస్..వెకేష్ మోడ్ అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫోటో పై శ్రద్ధా అభిమానులు ఆసక్తికర కామెంట్లు పోస్టు చేస్తున్నారు. హీరోయిన్లు అంతా అప్పుడే వేడుకల్లో మునిగిపోయారు. స్టార్ కపుల్స్ అంతా విదేశాలు చెక్కేసారు. హీరోయిన్లు అందారూ గోవా..మాల్దీవుల్ని లాక్ చేసారు. ఈ బ్యూటీ టాలీవుడ్ లో సిద్ధు ఫ్రం శ్రీకాకుళం చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన సంగతి తెలిసిందే. అటుపై మీడియం బడ్జెట్ చిత్రాల్లో నటించింది. ఆర్య –2 సినిమాతో నటిగా మంచి పేరొచ్చింది. బాలీవుడ్ లో..శాండిల్ వుడ్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. కానీ ఆ భాషల్లోనూ సక్సెస్ కాలేదు. ప్యూర్ సోల్ అనే ఓ ఇంగ్లీష్ చిత్రంలోనూ నటించింది. కానీ ఏవి కలిసి రాలేదు. ప్రస్తుతం ఓటీటీ వెబ్ సిరీస్ ల్లో బిజీగా ఉంది.

## పుష్ప ను చూసిన స్టార్ క్రికెటర్ ఏమన్నాడంటే..!




అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప సినిమా ను తెలుగు మరియు సౌత్ భాషల్లోనే కాకుండా హిందీ లో కూడా జనాలు తెగ ఆధరిస్తున్నారు. పలువురు ప్రముఖులు పుష్ప సినిమాను చూసి అల్లు అర్జున్ నటన మరియు దర్శకుడి పని తీరు గురించి ప్రశంసిస్తున్నారు. ఈ ప్రశంసలు అనేవి ఉత్తరాది నుండి కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఉత్తరాదిన పెద్ద ఎత్తున పుష్ప సినిమాను విడుదల చేయడం జరిగింది. బన్నీ మొదటి పాన్ ఇండియా మూవీగా విడుదల అయిన ఈ సినిమా భారీ వసూళ్లను దక్కించుకుంది. దాదాపుగా నార్త్ లో 50 కోట్ల వసూళ్లను రాబట్టినట్లుగా మైత్రి మూవీ మేకర్స్ చెబుతున్నారు. తాజాగా టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ హనుమ విహారి సినిమా ను చూశాడు. సినిమా చూస్తున్న సమయంలోనే సెన్సార్ కాపీని షేర్ చేసి.. ఏం సినిమా చూస్తున్నానో గెస్ చేయండి అంటూ పోస్ట్ పెట్టాడు. ఆ తర్వాత సినిమా గురించి తన వ్యూన్ పెట్టాడు. సినిమా చాలా బాగుందంటూ ప్రశంసించడంతో పాటు అల్లు అర్జున్ పుష్ప రాజ్ గా మారిన తీరును కూడా హనుమ విహారి ప్రశంసించాడు. హనుమ విహారి తన అభిప్రాయంను షేర్ చేయడంతో సినిమా గురించి మరోసారి జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. సినిమా కు జాతీయ స్థాయి సెలబ్రెటీల నుండి ప్రశంసలు దక్కుతున్న నేపథ్యంలో వసూళ్లు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. హనుమ విహారి ట్వీట్ కు అల్లు అర్జున్ స్పందించాడు. థ్యాంక్యూ సో మచ్.. మీరు నా నటన ను మెచ్చుకున్నందుకు గర్వంగా ఉంది. మీకు పుష్ప నచ్చినందుకు చాలా సంతోషంగా ఉందంటూ ట్వీట్ చేయడం జరిగింది. అల్లు అర్జున్ తో పాటు రష్మిక మందన్నా ను కూడా హనుమ విహారి ట్యాగ్ చేసి ఆమెను ప్రశంసించాడు. మొత్తానికి సినిమా విడుదల అయ్యి వారాలు గడుస్తున్నా కూడా జనాల నోట్లో ఇంకా అలాగే ఉంటుంది. సినిమా కు వస్తున్న టాక్ నేపథ్యంలో వసూళ్లు మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ ఏడాది 200 కోట్ల వసూళ్లను క్రాస్ చేసిన అతి కొన్ని సినిమాల్లో పుష్ప కూడా నిలిచింది. ఇక బాలీవుడ్ లో ఇప్పటికే కేజీఎఫ్ రికార్డును పుష్ప బ్రేక్ చేసినట్లుగా ట్రేడ్ వర్గాల టాక్.

## దుబాయ్ టవర్స్ పై సూపర్ స్టార్ ఫ్యామిలీ సెలబ్రేషన్స్!



సూపర్ స్టార్ మహేష్ ఫ్యామిలీ దుబాయ్ లో న్యూఇయర్ సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. మహేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న కొత్త సినిమా షూటింగ్ లో భాగంగా మహేష్ ఫ్యామిలీ సైతం దుబాయ్ ట్రిప్ లో ఉంది. షూటింగ్ సాగుతుండగానే... ఈ ఏడాది న్యూ ఇయర్ వేడుకల్ని దుబాయ్ లోనే సెలబ్రేట్ చేసుకున్నారు.తాజాగా దానికి సంబంధించిన ఓ ఫోటో వైరల్ గా మారింది. మహేష్..నమ్రత.. పిల్లలు గౌతమ్.. సితార కలసి గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. దుబాయ్ సిటీని కవర్ చేసేలా ఎత్తైనా టవర్స్ పై ఇలా మమేష్ ఫ్యామిలీ ఫోటో దిగింది. ఆకాశహార్మ్యం నుంచి దుబాయ్ సిటీ అంతా ఎంతో మనోహరంగా కనిపిస్తోంది.ఇందులో మహేష్ బ్లాక్ అండ్ బ్లూ కాంబినేషన్ ధరించాడు. బ్లాక్ టీషర్ట్ ఆపైన బ్లాక్ వింటర్ కోట్..బ్లూ జీన్ ఫ్యాంట్ ధరించాడు. ఇక నమ్రత లట్ ఎల్లో కలర్ షర్ట్ ధరించారు. నాచు కలర్ ఫ్యాంట్ ..వైట్ షూటస్ ధరించారు. సితార స్కై బ్లూ షర్ట్...బ్లూ చినుగల జీన్ ధరించింది క్యూట్ లుక్ లో ఆకట్టుకుంటోంది.ఇక గౌతమ్ టీషర్ట్ ..నిక్కరు ధరించాడు. ప్రస్తుతం ఫ్యామిలీ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ప్రతీ ఏడాది న్యూ ఇయర్ వేడుకల్ని మహేష్ చాలా ప్రత్యేకంగా ప్లాన్ చేస్తారు. ఫ్యామిలీతో విదేశాలు వెళ్లిపోయి వారం రోజుల పాటు ఎంజాయ్ చేసి వస్తారు. ఎక్కువగా ఇటలీ..ప్యారిస్..స్పెయిన్ వంటి దేశాలు వెళ్తుంటారు.అయితే కరోనా వైరస్ ఉధృతి భయాలతో పాటు..సినిమా షూటింగ్ కూడా ఉండటంతో దుబాయ్ తో సరిపెట్టుకున్నారు. సెలబ్రేషన్స్ అనంతరం మహేష్ మళ్లీ షూటింగ్ లో బిజీ అవుతారు. అనంతరం నమ్రత దుబాయ్ టూర్ ముగించి పిల్లలతో హైదరాబాద్ చేరుకుంటారు. కరోనా కొత్త వేరియంట్ ఓమిక్రాన్ ఉధృతి పెరుగుతోంది కాబట్టి నమ్రత పిల్లలితో బయటి ప్రదేశాలు తిరగడానికి ఆస్కారం కూడా లేదు. ప్రస్తుతానికి హైదరాబాద్ మాత్రమే కరోనాకి మంచి భద్రత గల ప్రదేశంగా చెప్పొచ్చు. అన్నట్టు ఎత్తైన ఆ భవంతి బుర్జ్ ఖలీఫా కాదు కదా? అంటూ అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దుబాయ్ లోనే అత్యంత ఎత్తైన ఆకాశహార్మ్యంగా టూరిజం ప్రాబల్యానికి ఉపకరిస్తున్న టవర్ గా బుర్జ్ ఖలీఫాకి పేరుంది. ఈ టవర్ పై ఇప్పటికే మహేష్ కి సంబంధించిన ఎన్నో సినిమాల షూటింగులు జరిగాయి. నిరంతరం ఇక్కడ తెలుగు–తమిళం –హిందీ సహా పలు భాషల చిత్రాల్ని దుబాయ్ పరిసరాల్లో తెరకెక్కిస్తున్నారు.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989